తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
ఖమ్మం - నల్లగొండ
భద్రాద్రి కొత్తగూడెం సూర్యాపేట యాద్రాద్రి భువనగిరి
ఆదివారం 01 ఆగష్టు 2026 | పేజీలు : 8




## జిల్లాలో ముగిసిన 12వ విడత ఆపరేషన్ ముస్కాన్

- 127 మంది బాలల గుర్తింపు, 90 కేసులు నమోదు
- బాలల రక్షణ కోసం నిరంతర తనిఖీలు-ఎస్పీ కె.నరసింహ



**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):** వెట్టిచాకిరికి, నిరాదరణకు గురైన బాలబాలికలకు, తప్పిపోయి వచ్చిన బాలలను గుర్తించి సంరక్షించడంలో భాగంగా ప్రతి సంవత్సరం జనవరి నెలలో ఆపరేషన్ స్మైల్, జూలై నెలలో ఆపరేషన్ ముస్కాన్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని జిల్లా ఎస్పీ కె.నరసింహ తెలిపారు.జిల్లాలో జూలై నెలలో నెల రోజుల పాటు జిల్లా పోలీసు, మిగతా 2లో

### పోలవరం బ్యాక్‌వాటర్ ప్రభావంతో
## భద్రాచలం ప్రాంతానికి ముంపు
### మాజీ మంత్రి పువ్వాడ అజయ్



ఖమ్మం కార్పొరేషన్, ఆగస్టు 1 (జనం సాక్షి ) భద్రాచలం పరిసర ప్రాంతాల్లో ప్రస్తుతం కనిపిస్తున్న గోదావరి వరద ఉద్ధృతి సహజ పరిస్థితుల వల్ల మాత్రమే కాదని, దిగువన ఆంధ్రప్రదేశ్‌లో నిర్మాణంలో ఉన్న పోలవరం

వార్తా లోపలి పేజీలో


## మొక్కల సంరక్షణ అందరి బాధ్యత

- నియోజకవర్గంలో ఆరులక్షల మొక్కల నాటడమే లక్ష్యం
- ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి



**భువనగిరి, ఆగస్టు 1 (జనంసాక్షి)** పర్యావరణ పరిరక్షణను ప్రజలందరి సామాజిక బాధ్యతగా భావించి ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి పిలుపునిచ్చారు. భువనగిరి పట్టణంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల ప్రాంగణంలో శుక్రవారం నిర్వహించిన వన మహోత్సవం కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భువనగిరి నియోజకవర్గ వ్యాప్తంగా ఐదు నుంచి ఆరు లక్షల మొక్కలు నాటే లక్ష్యంతో ప్రణాళికాబద్ధంగా విస్తృత స్థాయిలో కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా భువనగిరి పట్టణంలోనే అరవైవేల మొక్కలను నాటే లక్ష్యంతో వన మహోత్సవ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. పర్యావరణ సమతుల్యతను కాపాడుకోవడానికి పచ్చదనం ఎంతో అవసరమని ఎమ్మెల్యే అన్నారు. మొక్కల పెంపకం ద్వారా స్వచ్ఛమైన గాలి, ఆరోగ్యకరమైన వాతావరణం, భావితరాలకు మెరుగైన జీవన ప్రమాణాలు అందుబాటులోకి వస్తాయని తెలిపారు. మొక్కలు నాటడమే కాకుండా వాటిని సంరక్షించి పెంచడంలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. నేడు నాటిన






## గ్రామపంచాయతీ కార్యదర్శి సంతకం ఫోర్జరీ..

- రాజకీయ నాయకుడి పాత్రపై అనుమానాలు
- స్థానికంగా చర్చకు దారితీసిన భూ వివాదం

**మర్రిగూడ, ఆగస్టు1(జనంసాక్షి)** నల్లగొండ జిల్లా మర్రిగూడ మండలం ఖుదాబక్ష్‌పల్లి గ్రామం లో గ్రామపంచాయతీ ఖాళీ స్థలానికి సంబంధించిన వివాదం మరోసారి చర్చనీయాంశంగా మిగతా 2లో



# పట్టణ ఆర్యవైశ్య సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

## పట్టణ అధ్యక్షుడిగా ఊరే జనార్దన్ ఏకగ్రీవం

**కొండమల్లేపల్లి, ఆగస్టు 1 (జనంసాక్షి):** కొండమల్లేపల్లి పట్టణ ఆర్యవైశ్య సంఘం నూతన కమిటీని గౌరవ అధ్యక్షులు అలంపల్లి నరసింహ, ఆర్యవైశ్య మహాసభ జిల్లా మాజీ అధ్యక్షులు పెద్దలు పానుగంటి మల్లయ్యల సమక్షంలో శ్రీచక్ర శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో శనివారం పట్టణ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆర్యవైశ్య సంఘం పట్టణ నూతన అధ్యక్షులుగా ఊరే జనార్దన్, ప్రధాన కార్యదర్శిగా దాచేపల్లి వెంకటేశ్వర్లు, కోశాధికారిగా కొత్త వెంకటేశ్వర్లు లను ఆర్యవైశ్య సంఘం నాయకుల సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఏకగ్రీవంగా ఎన్నికైన పట్టణ కమిటీ 2026 - 2028 రెండు సంవత్సరాలు పదవీ బాధ్యతలు ఉంటాయన్నారు. ఈ సందర్భంగా కొండమల్లేపల్లి పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైన ఊరే జనార్దన్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో ఏకగ్రీవంగా పట్టణ అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా నియమించినందుకు ఆర్యవైశ్య సోదరులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఆర్యవైశ్య సభ్యులందరినీ సమన్వయం చేసుకుంటూ సంఘ అభివృద్ధికి పాటుపడతానని స్పష్టం చేశారు. ఆర్యవైశ్య ఐక్యతకు కృషి చేస్తూ శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయ ప్రతిష్టను పెంచుతూ సంఘం సభ్యులందరి ఆమోదంతో కార్యక్రమాలు ముందుకు తీసుకు వెళుతూ ఆర్యవైశ్య సంఘ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. ఆర్యవైశ్యులకు అందుబాటులో ఉంటూ తమ సహకారాలు అందిస్తానని పేర్కొన్నారు. అనంతరం నూతన కమిటీని సంఘం నాయకుల సమక్షంలో శాలువాలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. వారితోపాటు ఈ కార్యక్రమంలో దేవరకొండ నియోజకవర్గ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు సముద్రాల వెంకటేశ్వర్లు, గోవిందు జగతయ్య, నీలా లక్ష్మయ్య, కామిశెట్టి పాండరయ్య, రాచమల్ల నరసింహ, సముద్రాల ధనయ్య, దాచేపల్లి నరేందర్, కర్నాటి శ్రీనివాస్, చెట్లపల్లి శ్రీనివాస్, జిన్నం రామ్మూర్తి, ఆకుతోట లక్ష్మీనారాయణ, వీరమళ్ళ వెంకటయ్య, మిర్యాల శ్రీనివాస్, సముద్రాల కిరణ్, బూరుగు కుమార్, చందా ధనుంజయ, కామిశెట్టి శ్రీనివాస్, గౌరు వెంకటేశ్వర్లు, పాంపాటి శ్రీధర్, అంకిశెట్టి శేఖర్, తెరటిపల్లి విఠల్, మారం వెంకన్న, మంచికంటి జగన్మోహన్, బచ్చు వెంకటేశ్వర్లు, ఆలంపల్లి విజయ్, బూరుగు శ్రీకాంత్, నీలా విజయ్, గుమ్మడవల్లి జనార్దన్, నీలా ప్రవీణ్, గందె రాము తదితరులు పాల్గొన్నారు.



# గ్రామపంచాయతీ కార్యదర్శి సంతకం ఫోర్జరీ..

మారింది. గ్రామపంచాయతీ కార్యదర్శి సంతకాన్ని ఫోర్జరీ చేసి నకిలీ ధ్రువీకరణ పత్రం రూపొందించారంటూ గ్రామపంచాయతీ కార్యదర్శి ప్రసన్నబాబు మర్రిగూడ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో వ్యవహారం కొత్త మలుపు తిరిగింది.ఫిర్యాదు ప్రకారం, బొంత మల్లేష్ అనే వ్యక్తి 25-06-2025 తేదీతో గ్రామపంచాయతీ ధ్రువీకరణ పత్రాన్ని నకిలీగా తయారు చేసి, ఆ పత్రాన్ని ఆధారంగా చేసుకుని సంబంధిత భూమిపై హక్కు ఉందంటూ కోర్టును ఆశ్రయించినట్లు పేర్కొన్నారు. ఈ వ్యవహారంలో పందుల పాండు అనే వ్యక్తికి కోర్టు నోటీసులు జారీ అయినట్లు సమాచారం.కోర్టు నుంచి వచ్చిన పత్రాలను పరిశీలించిన గ్రామపంచాయతీ కార్యదర్శి, అందులోని ధ్రువీకరణ పత్రంపై ఉన్న సంతకం తనది కాదని, అది నకిలీ సంతకమని గుర్తించిన అనంతరం పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపింది. ఇదిలా ఉండగా, భూమి కొనుగోలు దస్తావేజు రాసిన ఒక రాజకీయ నాయకుడి పాత్రపై గ్రామంలో అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. భూమి బాండ్‌పై ఉన్న చేతిరాత, వివాదాస్పద ధ్రువీకరణ పత్రంలోని చేతిరాత ఒకే విధంగా కనిపిస్తున్నాయని కొందరు గ్రామస్తులు చర్చించుకుంటున్నారు. అయితే ఈ అంశంపై ఇప్పటివరకు ఎలాంటి అధికారిక నిర్ధారణ లేదా ఫోరెన్సిక్ నివేదిక వెలువడలేదు. అలాగే సంబంధిత నాయకుడిపై పోలీసులు ఎలాంటి అధికారిక ఆరోపణలు నమోదు చేశారనే సమాచారం కూడా లేదు. ఈ నేపథ్యంలో ఫిర్యాదులోని ఆరోపణలపై సమగ్ర దర్యాప్తు నిర్వహించి, పత్రం నిజానిజాలు, ఫోర్జరీ జరిగిందా లేదా, ఒకవేళ జరిగి ఉంటే అందుకు బాధ్యులెవరో తేల్చి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ మహారాజ్ పోస్టర్ ఆవిష్కరణ

### ఈనెల 10న రవీంద్రభారతిలో 376 వ జయంతి వారోత్సవాలు ప్రారంభం

**జై గౌడ్ జాతీయ అధ్యక్షుడు, టిపిసిసి ప్రధాన కార్యదర్శి వట్టికూటి రామారావు గౌడ్ పిలుపు**



**నేరేడుచర్ల ఆగస్టు 01 (జనంసాక్షి):** జై గౌడ్ ఉద్యమం జాతీయ కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 10న హైదరాబాద్ రవీంద్ర భారతిలో భరతమాత ముద్దుబిడ్డ తొలి తెలుగు బహుజన చక్రవర్తి శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ మహారాజ్ 376 వ జయంతి వారోత్సవాలు నిర్వహిస్తున్నామని గౌడ సోదరులంతా హాజరై విజయవంతం చేయాలని జై గౌడ్ ఉద్యమం జాతీయ అధ్యక్షుడు టిపిసిసి ప్రధాన కార్యదర్శి వట్టికూటి రామారావు గౌడ్ పిలుపునిచ్చారు. నేరేడుచర్ల పట్టణంలో జై గౌడ్ ఉద్యమ కమిటీ ఆధ్వర్యంలో శనివారం సమావేశం ఏర్పాటు చేశారు. శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ మహారాజ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ మహారాజ్ జయంతి వారోత్సవాల పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జై గౌడ్ ఉద్యమ రథసారథి వట్టికూటి రామారావు గౌడ్ మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ మహారాజ్ తెలంగాణ ప్రాంతంలోని జనగామ జిల్లా కిల్లాసపూర్ గ్రామంలో కల్లుగీత కార్మిక కుటుంబంలో జన్మించిన వీరుడని నాడు గ్రామాలపై జమీందారుల ఆగడాలకు చలించిపోయి కళ్ళు గీస్తే ఏమొస్తది కొడితే గోల్కొండ కోటనే కొట్టాలని శపథం చేసి బడుగు బలహీన వర్గాలను ఏకం చేసి గెరిల్లా పోరాటంతో మొగల్ సామ్రాజ్యంపై తిరుగుబాటు చేసి ఏడున్నర నెలలు గోల్కొండ కిల్లాను, 21 కోటలు కట్టించి 30 సంవత్సరాలు వివిధ ప్రాంతాలను పరిపాలించిన గొప్ప వీరుడని చత్రపతి శివాజీ మహారాజ్ సమకాలికుడని కీర్తించారు. జై గౌడ్ ఉద్యమ కమిటీ బాధ్యులు కొప్పు లక్ష్మీనారాయణ గౌడ్, చామకూరి వీరయ్య గౌడ్ లు ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో జై గౌడ్ ఉద్యమ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు గుండ్రాతి నారాయణ గౌడ్ జై గౌడ్ జాతీయ అధికార ప్రతినిధి శేష గాని నరేష్ గౌడ్ ఆవుల కోటి గౌడ్ బొల్లగాని సుబ్బు గౌడ్, దొంతగాని వెంకటేశ్వర్లు గౌడ్ బొడ్డు నాగభూషణం గౌడ్, బుడిగ శంకర్ గౌడ్ కుమార్ గౌడ్ పోలగాని భరత్ గౌడ్, వెంకటేశ్వర్లు గౌడ్ బొల్లేపల్లి వెంకన్న గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ సంస్థల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా నల్ల బ్యాడ్జీలతో నిరసన



**భద్రాచలం ఆగస్టు 01 (జనంసాక్షి)** విద్యుత్ సంస్థల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్ ఉద్యోగులు చేపట్టిన ఆందోళనకు సంఘీభావంగా ఎన్‌పీడీసీఎల్ ఉద్యోగులు శనివారం నల్ల బ్యాడ్జీలు ధరించి విధులకు హాజరై నిరసన తెలిపారు. ఈ సందర్భంగా భద్రాచలం జేఏసీ జిల్లా కన్వీనర్ జీవన్ కుమార్ మాట్లాడుతూ విద్యుత్ సంస్థల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఉద్యోగులు, కార్మికులు, ఉద్యోగ సంఘాలు అన్నీ ఏకతాటిపైకి రావాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరిస్తే ఉద్యోగుల భవిష్యత్ ప్రశ్నార్థకంగా మారే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. న్యాయమైన హక్కులను పరిరక్షించుకోవాలంటే ఐక్యంగా ఉద్యమించాల్సిన సమయం ఆసన్నమైందని ఆయన పిలుపునిచ్చారు. ఈ నిరసన కార్యక్రమంలో విద్యుత్ శాఖకు చెందిన పలువురు ఉద్యోగులు పాల్గొన్నారు.

# ప్రాథమిక పాఠశాలలో గోరింటాకు వేడుకలు

**చిట్యాల, ఆగస్టు 01 (జనంసాక్షి):** చిట్యాల మండలంలోని ఉరుమడ్ల గ్రామంలో మండల ప్రాథమిక పాఠశాలలో గోరింటాకు వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు ఆర్ వెంకన్న మాట్లాడుతూ నేటి సమాజంలోని పిల్లలు, యువకులు మనకు ఆనాది వస్తున్న అనేక విషయాలను పాటించాలన్నారు. దాంట్లో భాగంగా పాఠశాల లో గోరింటాకు వేడుకలు నిర్వహించి దాని వెనుక ఉన్న వైజ్ఞానిక విశేషాలు తెలియజేస్తూ ఆషాఢ మాసం లో గోరింటాకును గౌరీదేవి అనుగ్రహం, సౌభాగ్యానికి ప్రతీకగా అదే విధంగా వర్షా కాలంలో వచ్చే ఇన్ఫెక్షన్లను, శరీరంలో వచ్చే వేడినీ తగ్గించడానికి గోరింటాకు సహజ సిద్ధమైన ఔషధంగా పని చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ పట్ల మౌనిక జనార్దన్, ఉపాధ్యాయులు యాదయ్య, శిరీష,భవాని, మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# సంస్కృతి పాఠశాలలో ఘనంగా ఫ్రెండ్షిప్ డే మోడల్ బోనాలు

**కొండమల్లేపల్లి, ఆగష్టు 1 (జనంసాక్షి):** కొండమల్లేపల్లి పట్టణ కేంద్రంలోని సంస్కృతి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో శనివారం విద్యార్థులు ఫ్రెండ్షిప్ డే, తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీకైన మోడల్ బోనాల వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొని సాంస్కృతిక కార్యక్రమాలతో ప్రాంగణాన్ని అలరించారు. విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలకు పాఠశాల డైరెక్టర్ కట్టా వెంకట్ రెడ్డి, కరస్పాండెంట్ కట్టా శిరీష రెడ్డి, ప్రిన్సిపల్ సుదర్శన్ రెడ్డిలు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. విద్యార్థులు మోడల్ బోనాల పండుగ సందర్భంగా సంప్రదాయ నృత్యాలు, పాటలు ప్రదర్శించారు. ఫ్రెండ్షిప్ డే సందర్భంగా స్నేహం గొప్పతనాన్ని తెలియజేసే కార్యక్రమాలు నిర్వహించారు. విద్యార్థుల ఉత్సాహం, సాంస్కృతిక ప్రతిభ అందరినీ ఆకట్టుకుంది. ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం మాట్లాడుతూ విద్యార్థుల్లో సాంస్కృతిక విలువలు, స్నేహభావం, ఐక్యతను పెంపొందించడమే ఈ కార్యక్రమాల ముఖ్య ఉద్దేశమని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యాపక బృందం, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# మొక్కల సంరక్షణ అందరి బాధ్యత

ప్రతి మొక్క రేపటి తరాలకు జీవనాధారం అని పేర్కొన్న ఎమ్మెల్యే, పర్యావరణ పరిరక్షణ ఉద్యమంలో ప్రజలు, విద్యార్థులు, యువత స్వచ్ఛందంగా భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ తంగళ్లపల్లి శ్రీవాణి రవికుమార్, వైస్ చైర్‌పర్సన్ పోతంశెట్టి మంజుల వెంకటేశ్వర్లు, మున్సిపల్ కమిషనర్ చంద్రశేఖర్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అవేస్ చిష్తీ, జిల్లా అటవీ శాఖ అధికారి (ఆఈూ) సుధాకర్ రెడ్డి, భువనగిరి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు కూర వెంకటేష్, మున్సిపల్ కౌన్సిలర్లు, అటవీ శాఖ అధికారులు, మున్సిపల్ అధికారులు, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పట్టణ ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షుడిగా బూరుగు శివశంకర్

**కొండమల్లేపల్లి, ఆగస్టు 1 (జనంసాక్షి):** కొండమల్లేపల్లి పట్టణ ఆర్యవైశ్య యువజన సంఘం నూతన కమిటీని గౌరవ అధ్యక్షులు ఆలంపల్లి నరసింహ, ఆర్యవైశ్య మహాసభ జిల్లా మాజీ అధ్యక్షులు పెద్దలు పానుగంటి మల్లయ్యల సమక్షంలో శ్రీచక్ర శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో శనివారం యువజన సంఘం కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆర్యవైశ్య యువజన సంఘం పట్టణ నూతన అధ్యక్షులుగా బూరుగు శివశంకర్, ప్రధాన కార్యదర్శిగా సముద్రాల అజయ్ కుమార్, కోశాధికారిగా కామిశెట్టి వంశీకృష్ణలను ఆర్యవైశ్య సంఘం నాయకుల సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఏకగ్రీవంగా ఎన్నికైన కమిటీ 2026 - 2028 రెండు సంవత్సరాలు పదవీ బాధ్యతలు ఉంటాయన్నారు. ఈ సందర్భంగా పట్టణ ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైన బూరుగు శివశంకర్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో ఏకగ్రీవంగా పట్టణ అధ్యక్షుడిగా నియమించినందుకు ఆర్యవైశ్య సోదరులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# మా గిరిజన గ్రామాన్ని పట్టించుకునే వారే కరువైపోయారా

- ○అడవి రామవరం గ్రామపంచాయతీ కి కార్యదర్శి రావడమే మానేశాడు
- ○ మా మోర ఎవరికి చెప్పుకునేది పట్టించుకునే అధికారులే కరువై పోయారా
- ○ ప్రజల ప్రధాన సమస్య తాగునీటి సదుపాయం ఉన్న మోటార్ ఖరాబ్ పట్టించుకోని పంచాయతీ కార్యదర్శి,సర్పంచ్



**అశ్వాపల్లి ఆగస్టు 1(జనంసాక్షి)**
మండల పరిధిలోని అభయ అరణ్యంలో ఉన్న ఒక ఏజెన్సీ అడవి రామవరం గ్రామపంచాయతీ ఆదివాసి గిరిజన ప్రజల కష్టాలు అన్ని ఇన్ని కావు పట్టించుకునే అధికారులే కరువైపోయారా. ఈ సందర్భంగా అడవి రామవరం గ్రామ నివాసి గిరిజన మహిళ పాయం సమత మాట్లాడుతూ వాటర్ సమస్య ఎన్నిసార్లు చెప్పినా మా గ్రామ పంచాయతీ కార్యదర్శి పట్టించుకోవడంలేదని అసలు గ్రామ పంచాయతీకి రావడం మానేశాడని తెలిపారు మా ఊరు మొత్తంలో ఒక చేతి బోరు ఉంది ప్రతి కుటుంబానికి ఇదే దిక్కు అవుతుంది తాగడానికైనా ఇంటి అవసరాల కైనా ఈ చేతి బోరు దగ్గరికి వచ్చి భుజాలపై మోసకపోయి ఇంటి అవసరాలు తీర్చుకోవాల్సిన దుస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు మా ఊరు అడవిరామురం గ్రామానికి ప్రతి ఒక్క అధికారి వచ్చి పోవడమే తప్ప మా ప్రధానమైన తాగునీటి సమస్యను పట్టించుకోవడంలేదని అన్నారు దాదాపుగా ఒక నెల అవుతుంది మా గ్రామపంచాయతీ కార్యదర్శి కి ఫోన్ చేసినా ఎత్తడు గ్రామ ప్రజల సమస్యలను తెలుసుకోడు నెలకు ఒకసారి అట్లా వచ్చి ఇట్లా పోతాడు అని తెలిపారు మా వాటర్ ప్రధాన సమస్యని ఎవరికి చెప్పేది అని బాధ వ్యక్తం చేశారు మా మీద దయ ఉంచి ఇప్పుడైనా మండల స్థాయి అధికారులు ప్రజా ప్రతినిధులు మోటార్ కరాబ్ అయిన దాన్ని బాగు చేసి



మాకు తాగునీటి సమస్య తీర్చాలని మొరపెట్టుకుంటున్నామని తెలిపారు.



## స్టెమ్‌స్పార్క్ రెజోనెన్స్ శ్రీనగర్ లో మెహందీ వేడుకలు

**ఖమ్మం, (జనంసాక్షి) :**
స్థానిక శ్రీనగర్ కాలనీలో గల స్టెమ్‌స్పార్క్ రెజోనెన్స్ స్కూల్‌లో ఆషాఢ మాసం సందర్భంగా మెహందీ వేడుకలు అయిన హెన్నాజోల్‌ను ఘనంగా నిర్వహించారు. పాఠశాల డైరెక్టర్ కొండా శ్రీధర్ రావు మాట్లాడుతూ ఆషాఢ మాసంలో తెలుగువారందరూ ఎంతో ఇష్టంగా గోరింటాకు పెట్టుకుంటూ కుటుంబ సభ్యులందరితో ఆనందాన్ని పంచుకుంటారు. మెహందీ తెలుగు వారి సంస్కృతి, సాంప్రదాయాల్లో ఒక భాగంగా ఉన్నదంటూ అలాంటి మెహందీని విభిన్న ఆకృతులలో కళాత్మకంగా పెట్టుకొని రంగురంగుల దుస్తులలో వచ్చి ఎంతో ఉత్సాహంగా పాల్గొన్న విద్యార్థులందరిని అభినందించారు. స్టెమ్‌స్పార్క్ రెజోనెన్స్ స్కూల్ శ్రీనగర్ సంస్కృతి, సాంప్రదాయాలకు వారధిగా ఉంటుందని తెలియజేస్తూ, విద్యార్థులకు నాణ్యమైన ప్రమాణాలతో కూడిన విద్యను, సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉన్నతమైన విలువలను భోదిస్తున్నామంటూ నూతన ఆవిష్కరణలకు ముఖద్వారంగా స్టెమ్‌స్పార్క్ రెజోనెన్స్ స్కూల్ శ్రీనగర్ నిలుస్తుందని తెలియజేస్తూ మెహందీ యొక్క ప్రత్యేకతను వివరించి ఉత్సాహపరిచారు. ఈ మెహందీ వేడుకలకు విద్యార్థులను ప్రోత్సహించిన ఉపాధ్యాయ బృందాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ కృష్ణవేణి మాట్లాడుతూ భారతీయ సంస్కృతి సాంప్రదాయాల విలువలను విద్యార్థులలో పెంపొందించుటకు ఇటువంటి కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని తెలియజేస్తూ ఆషాఢ మాసం అనగానే గుర్తుకు వచ్చేది కుటుంబం అంతా కలిసి గోరింటాకు కాళ్ళకు, చేతులకు పెట్టుకుని ముచ్చటగా కనిపిస్తారని, గోరింటాకులో అనేక ఔషధ లక్షణాలు ఉంటాయని తెలియజేసారు. ఈ మెహందీ కార్యక్రమంలో పిన్సిపాల్, బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొని విజయవంతం చేసారు.

## ఘనంగా భోనాల పండుగ

**మధిర, ఆగస్టు 01 (జనంసాక్షి) :**
భరత్ స్కూల్ నందు తెలంగాణ సంస్కృతి కి ప్రతీకలైన భోనాల పండగను శనివారం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పలువురు విద్యార్థులు పోతురాజు, మహంకాళి అమ్మవారి వేషధారణ లతో అలరించారు. అలాగే ఫ్రెండ్షిప్ డే సందర్భంగా విద్యార్థులు ఒకరికొకరు రక్షాబంధన్లు కట్టుకొని స్నేహ బంధం కనబరచారు. ఈకార్యక్రమంలో కరెస్పాండెంట్ శ్రీమతి విద్యాలత వెంకట రెడ్డి, భరత్ స్కూల్ ప్రిన్సిపాల్స్ జింకలకోటేశ్వరరావు, తాండ్ర ఉమా, ఇంచార్జి ప్రిన్సిపాల్స్ ఐ.రవీంద్ర రెడ్డి, ఐ.స్రవంతి, ప్రియాంక మేడం, ఆర్ట్ మేడమ్ పూజిత ,నీలిమ మేడం , ప్రసాద్ సార్, తదితరులు పాల్గొన్నారు.






## దక్షిణ కోస్తా రైల్వే జనరల్ మేనేజర్ ని కలిసిన మధిర బిజెపి నాయకులు

మధిర, ఆగస్టు 01 (జనంసాక్షి):
మధిర రైల్వేస్టేషన్ తనిఖీ నిమిత్తం శనివారం మధిర విచ్చేసిన దక్షిణ కోస్తా జనరల్ మేనేజర్ని బిజెపి మధిర టౌన్, మండల నాయకులు కలసి పలు సమస్యలు పరిష్కరించాలని వినతిపత్రాన్ని అందజేశారు. మధిర రైల్వే స్టేషన్ లో నిలుపుదల చేయవలసిన రైళ్లను అదేవిధంగా కొత్త రైళ్లకు హాల్టింగ్ ఇవ్వటం, స్టేషన్లో నెలకొన్న ఇతర సమస్యలపై కోచ్ ఇండికేటర్ డిస్ప్లే బోర్డులు, మంచినీటి సరఫరా,
శౌచాలయ ఏర్పాటు, రెండో ఫ్లాట్ ఫామ్ లో షెడ్ల నిర్మాణం, తదితర సమస్యలు పరిష్కరించాలని విన్నవించడం జరిగింది.
రెండు తెలుగు రాష్ట్రాలకు వారధిగా 100 గ్రామాలకు కూడలుగా ఉన్న మధిర రైల్వే స్టేషన్ అభివృద్ధికి కృషి చేయాలని రైల్వే జీఎంని కోరడం జరిగింది. బిజెపి టౌన్, రూరల్ అధ్యక్షులు శివరాజు సుమంత్, గద్దం శ్రీహరి చౌదరి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలోఏలూరి నాగేశ్వరరావు, చిలువేరు సాంబశివరావు, గుండా చంద్రశేఖర్ రెడ్డి, పాపట్ల రమేష్, చక్రవర్తుల వరదరాజన్, దుగ్గిదేవర మణికంఠ తదితరులు పాల్గొన్నారు.

## స్మార్ట్ కిడ్జ్ పాఠశాలలో వెలివిరిసిన స్నేహబంధం

**ఖమ్మం ఆగస్టు 1, (జనంసాక్షి) :**
స్థానిక స్మార్ట్ కిడ్జ్ పాఠశాలలో శనివారం స్నేహితుల దినోత్సవం ఆనందోత్సవాలతో నిర్వహించారు. పాఠశాల విద్యార్థులు తరగతి లోని తమ మిత్రుల చేతికి ఫ్రెండ్షిప్ బ్యాండ్ కట్టి, మిఠాయిలు తినిపించి తమ స్నేహ బంధాన్ని చాటిచెప్పారు. చిన్నప్పటి నుండి తరగతిలో తమతో పాటు చదువుకుంటూ ప్రతి తరగతిలో తమతో మైత్రి బంధాన్ని పంచుకుంటున్న తమ మిత్రులతో సరదాగా, హుషారుగా గడిపారు. ఫ్రెండ్షిప్ డే వేడుకలతో పాఠశాలలో ఉత్సాహం, ఆనందం వెల్లి విరిసింది. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణ చైతన్య మాట్లాడుతూ స్నేహ బంధానికి సరిహద్దులు లేవని, వర్గ, ప్రాంతీయాలకు అతీతంగా స్నేహబంధం గౌరవం ఎల్లప్పుడూ వెల్లి విరుస్తున్నదని పేర్కొన్నారు. చిన్నప్పుడు ఏర్పడే స్నేహబంధం జీవితాంతం,కలకాలం వెల్లి విరుస్తుందని తెలియజేశారు. పురాణాల కాలం నుండి ఏఐ కాలం వరకు స్నేహబంధం విలువలు పదిలంగా ఉంటున్నాయని, ఇది స్నేహబంధం గొప్పతనాన్ని చాటి చెబుతున్నదని తెలిపారు. తమ పాఠశాలలో మైత్రి బంధం విలువను చాటి చెప్పేందుకు స్నేహితుల దినోత్సవ వేడుకలను నిర్వహిస్తూ ప్రతి విద్యార్థి భాగస్వామ్యులయ్యేలా ప్రోత్సహిస్తున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ చింతనిప్పు సుకన్య, ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు



## పోలవరం... వరమా? శాపమా?

**బూర్గంపహాడ్ ఆగస్టు 01 (జనంసాక్షి)**
గోదావరి పరివాహక ప్రాంతమైన బూర్గంపహాడ్ మండల రైతులకు ప్రతి వర్షాకాలం ఒక పరీక్షగా మారుతోంది. ఒకవైపు వర్షాభావం, మరోవైపు అనూహ్య వరదలు... ఈ రెండు విపత్తుల మధ్య రైతు జీవితం నలిగిపోతోంది. పంట పండుతుందా లేదా అనే ఆశతో సాగు ప్రారంభించిన రైతు, చివరకు నష్టాల లెక్కలతోనే మిగిలిపోతున్నాడు. ఈ ఏడాది కూడా అదే పరిస్థితి. వర్షాలు లేక నీటి సౌకర్యం ఉన్న రైతులను ఆశ్రయించి వరి నారుమళ్లు పెంచుకున్న రైతులు, ఒక్కసారిగా వచ్చిన గోదావరి వరదతో తీవ్ర నష్టాన్ని చవిచూశారు. వందల ఎకరాల్లో సాగు చేసిన పత్తి పంట నీట మునిగింది. లక్షల రూపాయల పెట్టుబడి కళ్లముందే కొట్టుకుపోయింది. పోలవరం ప్రాజెక్టు నిర్మాణం తర్వాత పరిస్థితులు మరింత మారిపోయాయని స్థానిక రైతులు చెబుతున్నారు. గతంలో వరదలు వచ్చినా కొద్ది రోజుల్లో తగ్గిపోయేవని, ఇప్పుడు వరద నీరు వేగంగా వచ్చి, ఎక్కువకాలం నిలిచి ఉండటంతో బ్యాక్‌వాటర్ ప్రభావం కనిపిస్తోందని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ వాదనపై అధికారికంగా సాంకేతిక అధ్యయనం అవసరమే అయినప్పటికీ, రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను మాత్రం విస్మరించలేం. ప్రతి ఏడాది వరదలు వస్తున్నాయి... అధికారులు వస్తున్నారు... ప్రజాప్రతినిధులు హామీలు ఇస్తున్నారు... కానీ శాశ్వత పరిష్కారం మాత్రం కనిపించడం లేదు. తాత్కాలిక సహాయ చర్యలతో రైతుల జీవితాలు మారవు. వరద ముంపు గ్రామాలకు రక్షణ కరకట్టలు నిర్మించాలా? లేక సురక్షిత ప్రాంతాలకు పునరావాసం కల్పించాలా? అనే అంశంపై ప్రభుత్వాలు ఆలస్యం చేయకుండా నిర్ణయం తీసుకోవాల్సిన అవసరం ఉంది. ఈ సమస్య ఒక్క తెలంగాణకు మాత్రమే పరిమితం కాదు. గోదావరి, పోలవరం ప్రాజెక్టుకు సంబంధించిన అంశం కావడంతో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాలు సమన్వయంతో వ్యవహరించి శాశ్వత పరిష్కార మార్గాన్ని అన్వేషించాలి. బ్యాక్‌వాటర్ ప్రభావంపై నిపుణులతో సమగ్ర అధ్యయనం నిర్వహించి, ప్రజల ఆందోళనలకు స్పష్టమైన సమాధానం ఇవ్వాలి. అభివృద్ధి ప్రాజెక్టులు ప్రజల జీవితాలను మెరుగుపరచడానికే, కానీ అదే అభివృద్ధి కారణంగా రైతులు ఏటా నష్టపోతుంటే, వారి ఆవేదనను వినడం, సమస్యకు శాశ్వత పరిష్కారం చూపడం ప్రభుత్వాల బాధ్యత. గోదావరి ఒడ్డున నివసించే ప్రజలు కోరేది హామీలు కాదు... భద్రమైన భవిష్యత్తు.

# కృషికి దక్కిన ఫలితం.. రెండు ప్రభుత్వ ఉద్యోగానికి ఎంపిక

**పట్టుదలే విజయానికి చిరునామా.. రేకులగడ్డ యువకుడి అరుదైన ఘనత**

**వరుసగా రెండు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన చిలకల జైరాం ? రైతు కుటుంబం నుంచి వెలుగొందిన విజయగాథ, యువతకు స్ఫూర్తి**



చందంపేట ఆగస్టు 01 జనం సాక్షి
చందంపేట మండలంలోని రేకులగడ్డ గ్రామానికి చెందిన చిలకల జైరాం తండ్రి  చిలకల గోవిందు అసాధారణ ప్రతిభ, అచంచల పట్టుదలతో వరుసగా రెండు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించి గ్రామానికి, మండలానికి గర్వకారణంగా నిలిచారు. సాధారణ రైతు కుటుంబంలో జన్మించిన జైరాం ఎన్నో ఆర్థిక, సామాజిక సవాళ్లను అధిగమిస్తూ నిరంతర సాధనతో విజయాలను సొంతం చేసుకున్నారు. లక్ష్యంపై దృష్టి, కష్టపడి చదవాలనే సంకల్పం ఉంటే ఏ పరిస్థితుల్లోనైనా విజయం సాధించవచ్చని ఆయన నిరూపించారు.జైరాం ఈ ఏడాది ఏప్రిల్ 24న నాగర్‌కర్నూల్ జిల్లా న్యాయ సేవా సంస్థలో స్టెనోగ్రాఫర్‌గా ప్రభుత్వ ఉద్యోగానికి ఎంపికయ్యారు. ఆ విజయంతోనే ఆగిపోకుండా మరింత శ్రమించి, జూలై 29న మహబూబాబాద్ జిల్లా న్యాయ సేవా సంస్థలో కూడా స్టెనోగ్రాఫర్‌గా మరో ప్రభుత్వ ఉద్యోగాన్ని సాధించారు. ఒకే ఏడాదిలో వరుసగా రెండు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించడం ఆయన ప్రతిభకు, కృషికి నిదర్శనంగా నిలిచింది.జైరాం సాధించిన ఈ విజయంతో రేకులగడ్డ గ్రామంలో ఆనంద వాతావరణం నెలకొంది. గ్రామ ప్రజలు, బంధుమిత్రులు, ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు, సన్నిహితులు ఆయనను ఘనంగా అభినందిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. రైతు కుటుంబం నుంచి వచ్చిన యువకుడు తన కష్టంతో ఉన్నత స్థానాన్ని అందుకోవడం పట్ల గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు. ప్రభుత్వ ఉద్యోగాల కోసం సిద్ధమవుతున్న యువత జైరాంను ఆదర్శంగా తీసుకుని పట్టుదలతో శ్రమిస్తే లక్ష్యాలను తప్పకుండా చేరుకోవచ్చని పలువురు అభిప్రాయపడ్డారు. గ్రామీణ ప్రాంతాల్లోనూ అపారమైన ప్రతిభ దాగి ఉందని, సరైన ప్రణాళిక, క్రమశిక్షణ, నిరంతర సాధన ఉంటే విజయాలు సొంతమవుతాయని జైరాం విజయగాథ మరోసారి చాటిచెప్పింది. భవిష్యత్తులో ఆయన మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించి మరెంతో మందికి స్ఫూర్తిగా నిలవాలని గ్రామ ప్రజలు ఆకాంక్షించారు.

## భద్రాచలం మండల విద్యాశాఖ అధికారిగా బెక్కంటి..



**భద్రాచలం ఆగస్టు 01 (జనంసాక్షి)**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా :- భద్రాచలం మండల విద్యాశాఖ అధికారిగా ఎస్ ఎన్ ఎ ఎం, జడ్పీహెచ్ఎస్, నర్సాపురం ప్రధానోపాధ్యాయులు బెక్కంటి శ్రీనివాసరావు నియామకం బి.ఆర్ .టి. యు .టి యస్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు కారంపూడి దశమ్ బాబు , దుమ్మగూడెం మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు డి. శ్రీనివాసరావు బి. మల్లికార్జునరావు, జిల్లా అధ్యక్ష ,ప్రధాన కార్యదర్శులు పి. నరసయ్య, సిహెచ్. ప్రభాకర్ రావు, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు బి. భాస్కర్ లు హర్షం వ్యక్తం చేశారు.

## ఏజెన్సీ గ్రామాల్లో ఎంపీపీ ఎస్ స్కూల్ టీచర్ డుమ్మా
## విద్యార్థులకు చదువే కరువు

**బయట స్కూల్లో ఎఫ్ ఆర్ ఎస్ వేసుకొని స్కూల్లో బినామీ టీచర్ ని పెట్టి వేతనం చెల్లించి ఏం చక్క తిరుగుతున్న అడవి రామవరం స్కూల్ టీచర్**

**ఆళ్లపల్లి ఆగస్టు1(జనంసాక్షి)**
మండల కేంద్రానికి 25 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఏజెన్సీ అడవి రామవరం గ్రామ పంచాయతీలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు చదువు చెప్పే టీచర్ టైం కు రాకుండా ఆదివాసి గిరిజన విద్యార్థుల భవిష్యత్ తో చెలగాటం ఆడుతున్నారని విద్యార్థి తల్లిదండ్రులు తెలిపారు.స్కూల్ విద్యార్థులకు పాఠాలు చెప్పమని బినామీగా లోకల్ లో ఉన్న వ్యక్తికి నెలసరి వేతనం ఇచ్చి మర్కోడు గ్రామం చుట్టుపక్కల్లో ఉన్న స్కూళ్లలో తిరుగుతూ బాధ్యత లేకుండా ఏం చెక్క ఎంజాయ్ చేస్తున్నారని విద్యార్థుల తల్లిదండ్రులు తెలుపుతున్నారు ఈ సమస్యపై ఎంఈఓ ని వివరణ కోరగా అలాంటిది ఏమీ లేదు స్కూల్లో టైం కు ఉండవలసిందేనని బినామిటీచర్లకు గవర్నమెంట్ నుండి ఏమి వేతనాలు చెల్లించడం లేదని అని తెలిపారు.జిల్లా విద్యాశాఖ అధికారులు జర మా మండలంలోని ఏజెన్సీ గ్రామాల స్కూళ్లలో విద్యా బోధన ఎలా ఉంది అని టీచర్స్ ఎలా పనిచేస్తున్నారు వీటిపై విచారణ చేపించి చర్య తీసుకోవాలని మా పిల్లలకు మంచి చదువు అందించాలని వారి భవిష్యత్తు తీర్చిదిద్దాలని విద్యార్థుల తల్లిదండ్రులు గ్రామ ప్రజలు తెలుపుతున్నారు.

## మాడ్గులపల్లి ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించిన సురేష్ యాదవ్‌కు శుభాకాంక్షలు

**గంజాయి, డ్రగ్స్‌కు యువత దూరంగా ఉండాలి ఎస్ఐ సురేష్ యాదవ్**




**మాడ్గులపల్లి, ఆగస్టు 01(జనం సాక్షి ):**
నల్గొండ జిల్లా మాడ్గులపల్లి మండల పోలీస్ స్టేషన్ నూతన స్టేషన్ హౌస్ ఆఫీసర్ (ఎస్ఐ)గా బాధ్యతలు స్వీకరించిన సురేష్ యాదవ్ ని బహుజన స్టూడెంట్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వల్లపుదాసు ప్రణవ్ ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి, శాలువాతో సత్కరించి, పుస్తకాన్ని బహుకరించి ఘనంగా అభినందించారు అనంతరం సే నో టూ డ్రగ్స్ పేరిట అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా యువత గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉంటూ తమ భవిష్యత్తును, కుటుంబ గౌరవాన్ని కాపాడుకోవాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా ఎస్ఐ సురేష్ యాదవ్ మాట్లాడుతూ మాదకద్రవ్యాలు యువత జీవితాలను పూర్తిగా నాశనం చేస్తాయని ఆందోళన వ్యక్తం చేశారు తల్లిదండ్రుల కష్టాన్ని గుర్తుంచుకుని, సమాజంలో మంచి మార్గంలో నడుచుకుంటూ ఆదర్శంగా నిలవాలని సూచించారు మండలంలో మాదకద్రవ్యాల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ పోలీసు శాఖకు సహకరించాలని కోరారు ఈ కార్యక్రమంలో బీఎస్ఎఫ్ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రణవ్, భీమ్ సోల్జర్స్ ఫౌండేషన్ జాయింట్ సెక్రటరీ శ్రీకాంత్, తోపుచర్ల ఉపసర్పంచ్ వల్లెపు నరేష్, నాయకులు నూకపంగ నరేష్, చంటి, నవీన్, సందీప్, శేషన్ పోలీస్ స్టేషన్ సిబ్బంది ఏ ఎస్ ఐ వెంకటేశ్వర్లు, సుదర్శన్ పాల్గొన్నారు.

# సేవా కార్యక్రమాలకు ఆర్థిక సహకారం అందిస్తాం

**వచ్చే బడ్జెట్లో ఆరోగ్య రంగానికి ఎక్కువ నిధులు కేటాయించాలి - నున్నా నాగేశ్వరరావు**



ఖమ్మం, (జనంసాక్షి) :
ఆరోగ్య సంరక్షణ కోసం డాక్టర్లు ఇచ్చే సలహాలను పాటించి ఆచరణలో పెడితేనే మనిషి జీవనశైలి దృఢంగా వుంటుంది అని సీపీఎం  పార్టీ ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, బ్యాంకు ఎంప్లాయ్ యూనియన్ నాయకులు కె.రమేష్ పేర్కొన్నారు. శనివారం నెల నెలా ఉచిత మెడికల్ క్యాంపులో భాగంగా మంచికంటి పంక్షన్ హాల్ లో ఉచిత మెడికల్ క్యాంపు విజయవంతంగా జరిగింది. బీవీకే మరియు సీపీఎం  పార్టీ ఖమ్మం టూ టౌన్ కమిటీ ఆధ్వర్యంలో ప్రతి నెల శనివారం జరుగుతున్న నేపథ్యంలో శనివారం నాలుగు వందల పేషెంట్లకు బిపి,  షుగర్, మూర్ఛ పేషెంట్లకు నెలకు సరిపడా మందులు పంపిణీ చేశారు. బ్యాంక్ ఎంప్లాయ్ యూనియన్ నాయకులు కె.రమేష్ మాట్లాడుతూ ఖమ్మం నగరంలో ప్రతి నెలా పేదలకు ఉపయోగపడే విధంగా మెడికల్ క్యాంపు నిర్వహించడం గొప్ప విషయం అని కొనియాడారు. తమ కుటుంబ నుంచి ఒక నెలకు సరిపడా మందులకు అయి ఖర్చును అందజేస్తామని హామీ ఇచ్చారు. సీపీఎం పార్టీ ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యం పట్ల ప్రభుత్వాలు సవతి తల్లి ప్రేమ చూపుతున్నారు అని ఆరోపించారు. వచ్చే రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్లో ఆరోగ్య రంగానికి నిధులు ఎక్కువ కేటాయించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ఖాళీ గా వున్న పోస్ట్ లు భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. పేద, మధ్య తరగతి ప్రజలు ప్రయివేట్ ఆస్పత్రిలో జాయిన్ అయితే వాళ్ల ఆర్థికంగా చాలా సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుంది అని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వ వైద్యాన్ని బలోపేతం చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ప్రముఖ ఆర్థోపెడిక్ డాక్టర్ తోటకూర వినోద్ , గైనకాలజిస్ట్ డాక్టర్ కొనకంచి ఆశా, చెస్ట్ నిపుణులు డాక్టర్ గోపగాని సురేందర్, పి సుబ్బారావు, జెట్ల రంగారావు, వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో ఉచితంగా టెస్ట్ లు అనంతరం మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై విక్రమ్, నాయకులు వై శ్రీనివాసరావు, పి ఝాన్సీ, బోడపట్ల సుదర్శన్, జె వెంకన్న బాబు, భద్రం, వాసిరెడ్డి వీరభద్రం, పి శివనారాయణ, అఫ్జల్, ప్రమీల, విజయలక్ష్మి, సీతా రామశేఖరం తదితరులు పాల్గొన్నారు

## జిల్లా పరిషత్ పాఠశాలను తనిఖీ చేసిన జిల్లా విద్యాశాఖాధికారి అశోక్

**మేళ్లచెరువు ఆగస్టు 01(జనం సాక్షి ):**
మేళ్లచెరువు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను జిల్లా విద్యాశాఖ అధికారి కే. అశోక్ ఆకస్మికంగా సందర్శించారు. తనిఖీలో భాగంగా ఆయన పలు కీలక అంశాలను పరిశీలించి, ఉపాధ్యాయులకు తగిన సూచనలు చేశారు. ఆయన నేరుగా 9వ తరగతి గదికి వెళ్ళి ఉపాధ్యాయులు గణితం ఎలా బోధిస్తున్నారో గమనించారు. అనంతరం విద్యార్థులను కొన్ని ప్రశ్నలు అడిగారు. విద్యార్థులు చెప్పిన చక్కటి సమాధానాలకు ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు.పాఠశాల ఉపాధ్యాయుల హాజరు రిజిస్టర్‌ను పరిశీలించి, టీచర్ల హాజరు తీరుపై ప్రశంసలు కురిపించారు. పాఠశాలలో ప్రతిరోజూ ఉపాధ్యాయులు విద్యార్థులు తప్పనిసరిగా ముఖ గుర్తింపుయాప్ ద్వారానే హాజరు వేయాలనిస్పష్టం చేశారు. మండల వ్యాప్తంగా ఉన్న ఆన్‌లైన్ హాజరును పరిశీలించిన ఆయన, మండలంలోని పాఠశాలలన్నీ దీనిని ఖచ్చితంగా పాటించాలని ఆదేశించారు. ఇటీవల పాఠశాలలో విద్యార్థులకు నిర్వహించిన 'బేస్ లైన్ టెస్ట్' మార్కులను తక్షణమే ఆన్‌లైన్ పోర్టల్‌లో అప్‌లోడ్ చేయాలని పాఠశాల సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు నారపరెడ్డి. ఉపాధ్యాయుని. ఉపాధ్యాయులు. విద్యార్థిని. విద్యార్థులు పాల్గొన్నారు



# ప్రపంచ మానవ అక్రమ రవాణా పట్ల అప్రమత్తంగా ఉండాలి

**సూర్యాపేట (జనంసాక్షి):** ప్రపంచ మానవ అక్రమ రవాణా పట్ల అప్రమత్తంగా ఉండాలని జిల్లా మహిళా సాధికారత కేంద్రం కో ఆర్డినేటర్ చైతన్య అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో ప్రపంచ మానవ అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కో ఆర్డినేటర్ చైతన్య విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ మానవ అక్రమ రవాణా అనేది సమాజానికి ఒక పెద్ద శాపమని, దీనిని రూపుమాపడంలో ప్రతి ఒక్కరి బాధ్యత ఎంతైనా ఉందని పేర్కొన్నారు. నేటి ఆధునిక కాలంలో అమ్మాయిలు, యువతులు సోషల్ మీడియా వాడకంలోనూ, కొత్త పరిచయాల విషయంలోనూ అత్యంత అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఉపాధి ఉద్యోగాల విషయంలో మోసపూరిత మాటలు చెప్పే అపరిచితుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద కార్య కలాపాలు కనిపిస్తే వెంటనే అధికారులకు సమాచారం అందించాలని అన్నారు. మహిళలు, బాలికల రక్షణ కోసం ప్రభుత్వం అనేక చట్టాలు, హెల్ప్‌లైన్ నంబర్లను అందుబాటులో ఉంచడం జరిగిందన్నారు. వాటిని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఏలాంటి క్లిష్ట పరిస్థితులు ఎదురైనా అధైర్యపడకుండా ధైర్యంగా ఎదుర్కోవాలని అన్నారు. ఉపాధ్యాయులకు, కుటుంబ సభ్యులకు వెంటనే తెలియజేయాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ హెచ్ఎం, మహిళా సాధికారత కేంద్రం జెండర్ స్పెషలిస్ట్ వినోద్, ఏంటిఏస్ భవ్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# ఆత్మ కమిటీ డైరెక్టర్‌గా జింకల ఎల్లేష్ యాదవ్ నియామకం

**తుర్కపల్లి, ఆగస్టు 1 (జనంసాక్షి)** తుర్కపల్లి మండలం గంధమల్ల గ్రామానికి చెందిన జింకల ఎల్లేష్ యాదవ్‌ను ఆలేరు నియోజకవర్గ ఆత్మ కమిటీ డైరెక్టర్‌గా నియమించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ బొత్త రాములు ఆధ్వర్యంలో గ్రామ కాంగ్రెస్ నాయకులు శనివారం ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ, రైతుల సంక్షేమం, వ్యవసాయాభివృద్ధికి ఎల్లేష్ యాదవ్ తన వంతు కృషి చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఆయన నియామకం గ్రామానికే గర్వకారణమని పేర్కొంటూ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గుమ్మడి బాలరాజు, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు గజం వంశీ, వార్డు సభ్యులు జల్ల గణేష్, గడిపె నరసింహులు, కలకుంట్ల రజిత, నాయకులు జక్కుల శ్రీశైలం, సిరిగిరి వెంకటేష్, ఆలేటి శ్రీశైలం, జూపల్లి తిరుపతి, ఆవుల కృష్ణమూర్తి, కలకుంట్ల బాలయ్య, కలకుంట్ల శ్రీకాంత్, భాదిని బాలయ్య తదితరులు పాల్గొన్నారు.




# ఆపరేషన్ ముస్కాన్ XII విజయవంతం

## పోలీస్ కమిషనర్ సునీల్ దత్

**ఖమ్మం కార్పొరేషన్, ఆగస్టు 1( జనం సాక్షి )** ఖమ్మం పోలీసు కమిషనరేట్ పరిధిలో నిర్వహించిన 'ఆపరేషన్ ముస్కాన్?చీఎఎ' విజయవంతంగా ముగిసిందని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు. జులై 1 నుంచి 31 వరకు నెల రోజుల పాటు చేపట్టిన ప్రత్యేక డ్రైవ్ మొత్తం 122 మంది చిన్నారులను రక్షించారన్నారు. వీరిలో 110మంది బాలురు, 12 మంది బాలికలు ఉన్నారన్నారు. ఆపరేషన్ ముస్కాన్లో భాగంగా తెలంగాణకు చెందిన 69 మంది చిన్నారులను రెస్క్యూ చేయగా.. ఇతర రాష్ట్రాలకు చెందిన 53 మంది చిన్నారులను గుర్తించారని వెల్లడించారు.

ఆపరేషన్‌లో భాగంగా ఖమ్మం పోలీసులు, కార్మిక శాఖ, డీసీపీయూ, సీడబ్ల్యూసీ, స్వచ్ఛంద సంస్థల సమన్వయంతో నాలుగు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి విస్తృతంగా తనిఖీలు నిర్వహించారని, పరిశ్రమలు, కంపెనీలు, దుకాణాలు, హోటళ్లు, నిర్మాణ ప్రదేశాలు తదితర ప్రాంతాల్లో సోదాలు చేపట్టారన్నారు. తనిఖీల్లో బాల కార్మికులు, భిక్షాటన చేస్తున్న పిల్లలను, ఇతర ప్రమాదకర పరిస్థితుల్లో ఉన్న చిన్నారులను గుర్తించి రక్షించారని తెలిపారు. రక్షించిన చిన్నారుల వివరాలను దర్పణ్ యాప్‌లో పోలీసులు నమోదు చేశారని అన్నారు. 53 ఎఫ్ఐఆర్ కేసులు నమోదు అయినట్లు తెలిపారు. అదేవిదంగా 103 మంది పిల్లలను వారి కుటుంబ సభ్యులందరికీ అప్పగించడం జరుగుతుందని, 19 మంది పిల్లలను బాలల సంరక్షణ గృహంలో ఉంచడం జరిగిందన్నారు. తప్పిపోయిన చిన్నారులను గుర్తించి వారి కుటుంబాలకు చేర్చే లక్ష్యంతో పోలీసులు ఆపరేషన్ ముస్కాన్ చేపట్టినట్లు తెలిపారు. చిన్నారుల భద్రతే లక్ష్యంగా నెల రోజుల పాటు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించినట్లు పోలీస్ కమిషనర్ వెల్లడించారు.

# 32 నెలలుగా నిరుపేదలకు అండగా గాంధీజీ ఫౌండేషన్

## నిరుపేదలను ఆదుకోవడంలో డాక్టర్ కోడి శ్రీనివాసులు ఆదర్శం...లయన్ కొండమీది లవకుమార్

**చండూరు, ఆగస్టు 1 (జనంసాక్షి)** నిరుపేదలకు అండగా నిలుస్తూ గాంధీజీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చేపడుతున్న సేవా కార్యక్రమాలు అభినందనీయమని లయన్స్ క్లబ్ ఆఫ్ చండూరు సేవ అధ్యక్షులు లయన్ కొండమీది లవకుమార్ అన్నారు. చండూరు మున్సిపల్ చైర్మన్, ట్రస్మా జిల్లా అధ్యక్షుడు, గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు 2024 జనవరి 1న ప్రారంభించిన నిత్యావసర సరుకుల పంపిణీ కార్యక్రమంలో భాగంగా శనివారం 32వ నెలలో 35 మంది నిరుపేదలకు ఒక్కొక్కరికి రూ.వెయ్యి విలువైన నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న లవకుమార్ మాట్లాడుతూ.. సమాజానికి సేవ చేయాలనే సంకల్పంతో డాక్టర్ కోడి శ్రీనివాసులు గాంధీజీ ఫౌండేషన్‌ను ఏర్పాటు చేసి 32 నెలలుగా నిరంతరంగా నిరుపేదలకు సేవలందించడం స్ఫూర్తిదాయకమన్నారు. మానవత్వంతో చేసే సేవ ఎంతో గొప్పదని, గ్రామీణ ప్రాంతాల్లో ఇలాంటి సేవా సంస్థల కార్యక్రమాలు మరింత విస్తృతం కావాలని ఆకాంక్షించారు. గాంధీజీ ఫౌండేషన్ మరింత మందికి సేవలందించే స్థాయికి ఎదగాలని కోరారు. కార్యక్రమంలో గాంధీజీ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు, లయన్స్ క్లబ్ ఆఫ్ చండూరు సేవ కోశాధికారి రాపోలు జగదీశ్వర్, ఎంజెఎఫ్ కొత్తపాటి సతీష్, సంగు జానయ్య, ఏనుగు వెంకట్‌రెడ్డి, పర్సనబోయిన రాజీవ్, సుర్గి శ్రీకాంత్, రాపోలు సాక్షిత్, చెరువెల్లి అభినవ్ కశ్యప్, దొంతరబోయిన శివ, చాడ అజయ్, గాంధీజీ విద్యాసంస్థల డైరెక్టర్ సరికొండ వెంకన్న, ప్రిన్సిపాల్ జానీ తదితరులు పాల్గొన్నారు.



# తల్లిపాల వారోత్సవాలు

**వలిగొండ, ఆగస్టు 1( జనంసాక్షి)** రామన్నపేట ప్రాజెక్టు పరిధిలోని అక్కంపల్లి గ్రామంలో శనివారం అంగన్వాడి ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాల కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సిడిపిఓ వెంకటరమణ మాట్లాడుతూ... తల్లులకు తల్లిపాల ప్రాముఖ్యతను ఇంకా ముర్రుపాలు ఎలా పట్టించాలని మొదటి వ్యాక్సిన్ పట్ల ఆమె అవగాహన కల్పించారు. అదేవిధంగా ముర్రుపాల వలన కలిగే రోగ నిరోధక శక్తి గురించి సిడిపిఓ వివరించారు ఇంకా అంగన్వాడి కేంద్రాల ద్వారా అందిస్తున్నటువంటి పౌష్టికాహారాన్ని అర్హులైన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఆమెకోరారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ పి పారిజాత ,గ్రామ సెక్రెటరీ చంద్రమౌళి ,సెక్టార్ అంగన్వాడి టీచర్ మంజుల, వివిధ గ్రామాల టీచర్లు రాపోలు సునీత ,బాల విజయ, పుణ్యవతి, కలమ్మ ,నాగమణి తల్లులు పాల్గొన్నారు.



# జిల్లాలో ముగిసిన 12వ విడత ఆపరేషన్ ముస్కాన్

జిల్లా యంత్రాంగం, జిల్లా సంక్షేమం, బాలల రక్షణ, లేబర్, రెవెన్యూ, హెల్త్ మొదలగు డిపార్ట్మెంట్ ల అధికారుల సమన్వయంతో నిర్వహించిన ఆపరేషన్ ముస్కాన్ కార్యక్రమంను పకడ్బందీగా నిర్వహించినట్లు తెలిపారు. ఆపరేషన్ ముస్కాన్ పూర్తయిన సందర్భంగా శనివారం జిల్లా పోలీస్ కార్యాలయంలో సంబంధిత బృందాలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ముస్కాన్ కార్యక్రమంలో బాగా పని చేసి ఎక్కువ పిల్లలను సంరక్షించడంలో కృషి చేసిన సిబ్బందిని అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమం ద్వారా జిల్లా వ్యాప్తంగా నిరాదరణకు, వెట్టిచాకిరీ గురవుతున్న 127 మంది బాలలను గుర్తించి వారి తల్లిదండ్రులకు, సమరక్షకులకు క్షేమంగా అప్పగించడం జరిగిందన్నారు. వీరిలో తెలంగాణ రాష్ట్రానికి చెందిన వారు 56 మంది బాలలు ఉండగా వీరిలో 52 మంది బాలురు, 4 గురు బాలికలు ఉన్నారని, ఇతర రాష్ట్రాలకు చెందిన వారు 71 మంది బాలలు ఉండగా వీరిలో 65 మంది బాలురు, 6 గురు బాలికలు ఉన్నారని తెలిపారు. అధికారుల పర్యవేక్షణలో జిల్లా వ్యాప్తంగా రెస్క్యూ టీమ్స్ వివిధ ప్రదేశాల్లో వీరందరినీ గుర్తించి వీరికి రక్షణ కల్పించడం జరిగిందని పేర్కొన్నారు. ఆపరేషన్ స్మైల్, ముస్కాన్ ఉద్దేశ్యాన్ని, లక్ష్యాన్ని చేరేలా సిబ్బంది అందరూ బాగా పని చేశారన్నారు. బాలకార్మిక వ్యవస్థ సమూలంగా నిర్మూలించి బాలల వికాసానికి ప్రతి ఒక్కరూ తోడ్పడాలని అన్నారు. బాలల రక్షణకు పోలీసు తనిఖీలు నిరంతరం నిర్వహిస్తామని అన్నారు. బాలల వికాసానికి, బంగారు భవిష్యత్తుకు ప్రతి ఒక్కరూ పాటుపడాలని కోరారు. వెట్టిచాకిరి గురిచేసే వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రభుత్వాలు ఉచిత వసతి తో కూడిన విద్యను అందిస్తున్నాయని, పిల్లలను ఉన్నత చదువులు చదివించి వారికి బంగారు భవిష్యత్తును అందించాలని తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు. అలవాటుగా ఇలాంటి నేరాలకు పాల్పడితే అలాంటివారిని గుర్తించి కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఏఎస్పీ రవీందర్ రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి ప్రేమ్ రాజ్, డిసిఆర్బి డిఎస్పి రవి, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రామారావు, డిసిఆర్బి ఇన్స్పెక్టర్ మగ్దుం అలీ, మహిళా ఎస్ఐలు మౌనిక, నీలిమ, చైల్డ్ సంరక్షణ అధికారులు శ్రీలక్ష్మి, ఉమామహేశ్వరి, నాగులమీరా, నాగరాజు, వంశీ, విద్యాసాగర్, ముస్కాన్ బృందం ఎస్ఐ మల్లేశం, రహిముద్దిన్, ఏఎస్ఐ వెంకన్న, ఏఎస్ఐ సైదాబి, లేబర్ శాఖ సిబ్బంది సందీప్, ముస్కాన్ టీమ్స్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# తల్లిపాలే బిడ్డకు ఆరోగ్యం

○ముర్రు పాలు బిడ్డకు రోగ నిరోధక శక్తినిస్తాయి

○ఐసిడిఎస్ సూపర్వైజర్ శోభారాణి..

**సంస్థాన్ నారాయణపురం, ఆగస్టు 01, (జనంసాక్షి):** తల్లిపాలు బిడ్డకు ఆరోగ్యమని ఐసిడిఎస్ సూపర్వైజర్ శోభారాణి అన్నారు. సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రం లోని ఐదవ అంగన్వాడీ కేంద్రంలో శని వారం తల్లిపాల వారోత్సవాలు నిర్వహిం చారు. ఈ సందర్భంగా సూపర్వైజర్ మాట్లాడుతూ బిడ్డ పుట్టిన గంటలోపే ముర్రు పాలు తాగించాలని అవి బిడ్డకు రోగనిరోధక శక్తినిస్తాయని సూచించారు. బిడ్డకు ఆరు నెలల వరకు పూర్తిగా తల్లి పాలు మాత్రమే పట్టించాలని తెలిపారు. బిడ్డకు పాలు ఇవ్వడం వల్ల తల్లి బిడ్డల ఆరోగ్యం బాగుంటుందని వివరించారు. బిడ్డకు పాలు ఇవ్వడం వల్ల తల్లికి గర్భాశయ ముఖద్వారా క్యాన్సర్ వచ్చే అవకాశాలు తగ్గుతాయని సూచించారు. అందుకే ప్రతి తల్లి తన బిడ్డలకు పాలను ఇచ్చి సం రక్షించాలని కోరారు. అనంతరం కాలనీలో తల్లులు, పిల్లలు ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ అరుణ, వార్డు సభ్యురాలు ప్రశాంతి, ఆశా కార్యకర్త సరిత, ఆయా విమల, తల్లులు పిల్లలు తదితరులు పాల్గొన్నారు.



# కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను మానుకోవాలి

## ఏఐటీయుసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.బాలరాజు

సూర్యాపేట (జనంసాక్షి):




కేంద్రంలోని పీఎం నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను అమలు చేయడాన్ని మానుకోవాలని ఏఐటియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.బాలరాజు అన్నారు.శనివారం జిల్లా కేంద్రంలోని హోటల్ రిధిక ఇన్ జరిగిన ఏఐటియుసి జిల్లా మూడవ మహాసభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.ఏఐటియుసి జిల్లాలో 31 సంఘాలు, 10 రాష్ట్ర సంఘాలతో ఐదు వేల సభ్యత్వాలతో బలమైన యూనియన్ గా జిల్లాలో కార్మికుల పక్షాన పోరాటం చేస్తుందని అన్నారు.అనేక పోరాటాల ద్వారా సాధించుకున్న హక్కులను కేంద్ర ప్రభుత్వం కాలరాస్తుందని, 8 గంటల పని విధానం రద్దు చేసి కార్పొరేట్లకు అనుకూలంగా చట్టాలను తయారు చేస్తున్నారని అన్నారు.సమస్యల పరిష్కారం కోసం చివరి అస్త్రంగా సమ్మెలు చేస్తున్నామని తెలిపారు.సమ్మె చేయడం కూడా చట్ట విరుద్ధమని ప్రకటించి సమ్మె చేసిన వారిని జైల్లో పెడుతున్నారని అన్నారు.దేశంలోని కార్మిక వర్గాలంతా ఏకం కావాలని, కార్మిక వ్యతిరేక విధానాలపై పోరాడాలని పిలుపునిచ్చారు.గతంలో పోరాడితేనే భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేశారని, దానివల్ల అనేక ప్రయోజనాలు కలుగుతున్నాయని అన్నారు.హమాలీలకు, ఆటో కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.అంగన్వాడీలు, ఆశా వర్కర్లు మధ్యాహ్న భోజన కార్మికులు, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులకు కనీస వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు.కాంట్రాక్టు ఉద్యోగులను ప్రభుత్వ ఉద్యోగులు గుర్తించాలని అన్నారు.ఈ మహాసభలో కార్మికుల సమస్యలు చర్చించి భవిష్యత్తు కార్యాచరణనను రూపొందిస్తామని తెలిపారు. పిఎఫ్, ఈఎస్ఐ మీద సీలింగ్ ఎత్తివేయాలని అన్నారు.ఏఐటియుసి రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి ఎం.నరసింహ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కూడా కార్మికుల సమస్యల మీద ఎటువంటి నిర్ణయాలు తీసుకోవట్లేదని, వేతనాలు పెంచడం లేదని అన్నారు.గత ప్రభుత్వాలు చేసిన అప్పుల మూలంగా తమ వద్ద నిధులు లేవని చెప్తున్నారని అన్నారు.ఉద్యోగ వేతనాల పెంపు, కాంట్రాక్ట్ కార్మికులు, అంగన్వాడిలకు, ఆశావర్కర్లకు కనీస వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ పోరాడాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఏఐటియుసి జిల్లా కార్యదర్శి మేకల శ్రీనివాస్, ధూళిపాల ధనుంజయ నాయుడు, దేవవరం మల్లేశ్వరి, జడ శ్రీనివాస్,చామల అశోక్ కుమార్, దంతాల రాంబాబు, బూర వెంకటేశ్వర్లు,గుగులోతు రాజారామ్, తిరుపురం సుధాకర్ రెడ్డి, నిమ్మల ప్రభాకర్, స్వప్న, కవిత, గోపమ్మ, ఖమ్మంపాటి రాము, ఎడవెల్లి శ్రీకాంత్, సాయిబాబు, బి.శ్యాంసుందర్, ఎస్ కె.లతీఫ్, బూర సైదులు, ఖమ్మంపాటి అనంతయ్య, రాఘవరెడ్డి, దంతాల పద్మ, రేఖ, కార్మిక సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సీపీఐ సీనియర్ నాయకుడు

# గౌరెల్లి నరసయ్య కన్నుమూత

**పార్టీ జెండా కప్పి నివాళులర్పించిన సీపీఐ నాయకులు**

**ఆయన మరణం పార్టీకి తీరని లోటన్న మండల కార్యదర్శి మాణిక్యం**

మోటకొండూరు, ఆగస్టు 1 (జనంసాక్షి): మండలంలోని చాడ గ్రామానికి చెందిన సీపీఐ సీనియర్ నాయకుడు గౌరెల్లి నరసయ్య శనివారం మృతి చెందారు. ఆయన భౌతికకాయాన్ని సీపీఐ మండల కార్యదర్శి గాదెగాని మాణిక్యం, సహాయ కార్యదర్శి ముసుకు పెంటారెడ్డి సందర్శించి, పార్టీ జెండా కప్పి ఘనంగా నివాళు



లర్పించారు. ఈ సందర్భంగా మాణిక్యం మాట్లాడుతూ.. చిన్ననాటి నుంచే సీపీఐ పోరాటాలకు ఆకర్షితులై, మచ్చ సింహారితో కలిసి ఎన్నో భూపోరాటాల్లో నరసయ్య చురుకుగా పనిచేశారని గుర్తుచేశారు. పేదల పక్షాన నిలిచిన ఆయన మరణం పార్టీకి తీరని లోటని పేర్కొంటూ, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ గ్రామ కార్యదర్శి సుప్పరి సోములు, నాయకులు రాపాక నరసింహులు, సుప్పరి భాగ్యమ్మ, ఎండీ ఇసుబ్, సుప్పరి సాయిలు, ముస్తాల రాములు, రాపాక ఉమా తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ మండల బాధ్యతల స్వీకరణ

గుర్రంపోడు ఆగస్టు 01 (జనంసాక్షి)

గుర్రంపోడు మండల కేంద్రంలోని గాలి జంగయ్య ఫంక్షన్ హాల్లో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు మండల కమిటీల పునర్నిర్మాణ సమావేశం నిర్వహించారు. మండల ఇంచార్జి మదుపు పోలేని యాదయ్య మాదిగ అధ్యక్షతన జరిగిన సమావేశానికి రాష్ట్ర సమన్వయకర్త జానకి రామ్ చౌదరి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ అనంతరం మాదిగల సామాజిక, ఆర్థిక, రాజకీయ అభివృద్ధి కోసం ఉద్యమాన్ని మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు.అనంతరం ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడిగా కొమ్ము రమేష్ మాదిగ, అధికార ప్రతినిధిగా పాల్వాయి నరేష్ మాదిగ, ప్రధాన కార్యదర్శిగా గాదెపాక కోటేష్ మాదిగ, ఉపాధ్యక్షులుగా కొమ్ము మహేష్, భూషిపాక నరసింహ మాదిగ, పోలేని యాదగిరి మాదిగ, కార్యదర్శిగా అందుగుల హరికృష్ణ మాదిగ, సంయుక్త కార్యదర్శిగా పోలేని శంకర్ మాదిగ, ప్రచార కార్యదర్శిగా తరి నగేష్ ఎన్నికయ్యారు. ఎంఎస్పీ మండల అధ్యక్షుడిగా రేపాక నర్సింహా, అధికార ప్రతినిధిగా పాలడుగుల శశికుమార్ ఎన్నికయ్యారు.ఈ సమావేశానికి ఎంఎస్పీ రాష్ట్ర నాయకులు కొమిరే స్వామి మాదిగ, ఎమ్మార్పీఎస్ మాజీ జిల్లా అధ్యక్షులు ఇరిగి శ్రీశైలం మాదిగ విశిష్ట అతిథులుగా పాల్గొన్నారు. గురంపోడ్ మండలంలోని అన్ని గ్రామాల ఎమ్మార్పీఎస్ నాయకులు, కార్యకర్తలు హాజరయ్యారు.



## నాంచారిపేట నూతన పంచాయతీ

# కార్యదర్శికి ఘన సత్కారం

**అంకితభావంతో పనిచేసి గ్రామాన్ని అభివృద్ధి చేయాలని ఆకాంక్ష**

**శాలువాతో సన్మానించిన వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు**

మోటకొండూరు, ఆగస్టు 1 (జనంసాక్షి):యాదాద్రి భువనగిరి జిల్లా నాంచారిపేట గ్రామానికి నూతన పంచాయతీ కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించిన శ్రీకాంత్‌ను శనివారం గ్రామ ప్రజాప్రతినిధులు, నాయకులు ఘనంగా సన్మానించారు. 6వ వార్డు సభ్యుడు ఫైళ్ల మహేష్ రెడ్డి, పీసరి శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో నూతన కార్యదర్శికి శాలువా కప్పి



అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రామ అభివృద్ధికి అంకితభావంతో పనిచేస్తూ, ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని ఆకాంక్షించారు. గ్రామాభివృద్ధికి పాలకవర్గ సభ్యులు, ప్రజలంతా కలిసికట్టుగా సహకరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, యువకులు, ప్రజలు పాల్గొని నూతన కార్యదర్శికి శుభాకాంక్షలు తెలిపారు.



**నాంచారిపేట నూతన పంచాయతీ కార్యదర్శికి ఘన సత్కారం**

**అంకితభావంతో పనిచేసి గ్రామాన్ని అభివృద్ధి చేయాలని ఆకాంక్ష**

**శాలువాతో సన్మానించిన వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు**

మోటకొండూరు, ఆగస్టు 1(జనం సాక్షి)

యాదాద్రి భువనగిరి జిల్లా నాంచారిపేట గ్రామానికి నూతన పంచాయతీ కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించిన శ్రీకాంత్‌ను శనివారం గ్రామ ప్రజాప్రతినిధులు, నాయకులు ఘనంగా సన్మానించారు. 6వ వార్డు సభ్యుడు ఫైళ్ల మహేష్ రెడ్డి, పీసరి శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో నూతన కార్యదర్శికి శాలువా కప్పి అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రామ అభివృద్ధికి అంకితభావంతో పనిచేస్తూ, ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని ఆకాంక్షించారు. గ్రామాభివృద్ధికి పాలకవర్గ సభ్యులు, ప్రజలంతా కలిసికట్టుగా సహకరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, యువకులు, ప్రజలు పాల్గొని నూతన కార్యదర్శికి శుభాకాంక్షలు తెలిపారు.

## అధికారుల నిర్లక్ష్యం

# విషమవుతున్న భగీరథ నీరు

- మాడుగులపల్లి మండల కేంద్రంలో కలుషిత నీటి సరఫరా
- తాగేదెలా అంటూ మండిపడుతున్న ప్రజలు
- అధికారుల పర్యవేక్షణ శూన్యం ప్రజా ఆరోగ్యంపై తీవ్ర నిర్లక్ష్యం

ప్రతి ఇంటికీ స్వచ్ఛమైన తాగునీరు అందిస్తున్నామని ప్రభుత్వం ఆర్భాటంగా ప్రకటనలు గుప్పిస్తున్నా, క్షేత్రస్థాయిలో మాత్రం ప్రజలకు కలుషిత నీరే దిక్కవుతోంది నల్గొండ జిల్లా మాడుగులపల్లి మండల కేంద్రంలో మిషన్ భగీరథ నీటి సరఫరా తీరు తీవ్ర విమర్శలకు దారితీస్తోంది నల్లాల్లో వస్తున్న రంగు మారిన, మురికి నీటిని చూసి స్థానిక ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు ఈ నీళ్లను మేము తాగేది ఎలా? అంటూ నిరసన వ్యక్తంచేస్తున్నారు

**క్షేత్రస్థాయిలో అసలేం జరుగుతోంది?**

మండల కేంద్రంలో సరఫరా అవుతున్న నీరు ఏమాత్రం తాగడానికి పనికిరాకుండా వస్తోంది నీటి శుద్ధీకరణ (ఫిల్ట్రేషన్) సరిగ్గా జరగకపోవడం, పైప్‌లైన్ల లీకేజీల ద్వారా



మురికినీరు కలవడం వల్లే ఈ పరిస్థితి దాపరించిందని స్థానికులు ఆరో పిస్తున్నారు నీటి నాణ్యతను తనిఖీ చేయా ల్సిన అధికారులు కాగితాలకే పరిమితమ య్యారని, నీటిని విడుదల చేసే సిబ్బంది ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి

**రోగాల బారిన పడాల్సిందేనా?**

కలుషిత నీటిని వాడటం వల్ల డయేరియా, వాంతులు, ఇతర ప్రాణాంతక సాంక్రమిక రోగాలు వచ్చే ప్రమాదముందని ప్రజలు భయాందోళన చెందుతున్నారు పంపిణీకి ముందు క్లోరినేషన్ ప్రక్రియ అసలు జరుగుతుందా లేదా అన్నది ప్రశ్నార్థకంగా మారింది అధికారుల నిర్లక్ష్యం వల్ల ఏ చిన్నపిల్లలకో, వృద్ధులకో ఆరోగ్యం క్షీణిస్తే బాధ్యత ఎవరిదని ప్రజలు ఘాటుగా ప్రశ్నిస్తున్నారు

**తక్షణమే చర్యలు తీసుకోకపోతే ఆందోళనలు తప్పవు!**

మండల కేంద్రంలో నెలకొన్న ఈ తీవ్రమైన సమస్యపై సంబంధిత మిషన్ భగీరథ అధికారులు, పంచాయతీ యంత్రాంగం తక్షణమే స్పందించాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు పైప్‌లైన్ లీకేజీలను అరికట్టి, శుద్ధి చేసిన నీటిని మాత్రమే పంపిణీ చేయాలని, లేని పక్షంలో మండల కేంద్రంలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరిస్తున్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు అందేలా చేస్తాం

## జలసిరి, మహిళా సాధికారత, మాదకద్రవ్యాల నిర్మూలనపై అవగాహన

**చౌటుప్పల్ : ఆగస్టు 01 (జనంసాక్షి)**
గ్రామంలోని అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు అందేలా చేస్తామని ఎంపిడివో శ్రీలత అన్నారు. మండలం పరిధిలోని స్వాములవారి లింగోటం గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద శనివారం గ్రామ సర్పంచ్ భీమిడి ప్రదీప్ అధ్యక్షతన జలసిరి, నీటి నిల్వ, పొదుపు, మహిళా సాధికారత, బాలసభ, గ్రామాభివృద్ధి, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు, మాదకద్రవ్యాల నిర్మూలన, సైబర్ నేరాల నివారణ అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సభలో చౌటుప్పల్ టౌన్ ఇన్‌స్పెక్టర్ జి. మన్మధకుమార్ , ఎస్.ఐ. అజయ్ భార్గవ్, సీడీఈడబ్ల్యూ కృష్ణవేణి అతిధులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గ్రామంలోని గ్రామ పంచాయతీతో సమన్వయం చేసుకుంటూ అభివృద్ధి పనులను వేగవంతం చేస్తామని తెలిపారు. యువతను మాదకద్రవ్యాల బారిన పడకుండా కాపాడేందుకు పోలీస్ శాఖ ప్రత్యేక చర్యలు చేపడుతోందని, డ్రగ్స్ మాఫియాపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సోషల్ మీడియాను బాధ్యతాయుతంగా వినియోగించాలని, సైబర్ మోసాలకు గురైతే వెంటనే జాతీయ సైబర్ హెల్ప్‌లైన్ 1930కు ఫిర్యాదు చేయాలని కోరారు. గ్రామంలో శాంతిభద్రతల పరిరక్షణకు ప్రజలు పోలీసులకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. మహిళలు స్వయం ఉపాధి మరియు ప్రభుత్వ రుణాలు, శిక్షణల ద్వారా ఆర్థికంగా బలోపేతం కావాలని పిలుపునిచ్చారు. గ్రామంలో సీసీ రోడ్లు, ఆధునిక డ్రైనేజీ వ్యవస్థ, వీధి దీపాలు, సీసీ కెమెరాల ఏర్పాటు వంటి పనులను వేగంగా పూర్తి చేస్తున్నామని తెలిపారు. ఇందిరమ్మ గృహ పథకం కింద తొలి విడత ఇళ్లు, పెన్షన్లు అందజేశామని, రెండో విడతలో మిగిలిన అర్హులందరికీ లబ్ధి చేకూరుస్తామని తెలిపారు. అనంతరం శ్రీ ఓంకారేశ్వర స్వామి దేవాలయం ఆవరణలో కమ్యూనిటీ సోక్‌పిట్ నిర్మాణానికి



శంకుస్థాపన చేయడంతో పాటు, పలు వార్డుల్లో ఇంకుడు గుంతల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. హైస్కూల్ ఆవరణలో వనమహోత్సవంలో భాగంగా మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బాతరాజు ధనంజయ్, పంచాయతీ కార్యదర్శి కావ్య, తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా శ్రీ ఆందోళ్ మైసమ్మ 21వ బోనాల మహోత్సవం

**చౌటుప్పల్ ఆగస్టు 01 (జనంసాక్షి)**
మండల పరిధిలోని దండు మల్కాపురం గ్రామంలోని శ్రీ ఆందోళ్ మైసమ్మ అమ్మవారి 21వ బోనాల మహోత్సవాన్ని శనివారం గ్రామంలో అత్యంత వైభవంగా నిర్వహించారు. వేడుకల్లో భాగంగా ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో అమ్మవారికి భక్తిశ్రద్ధలతో గంగ బోనం సమర్పించారు. మహిళలు సాంప్రదాయబద్ధంగా బోనాలతో ఊరేగింపుగా ఆలయానికి చేరుకుని అమ్మవారికి నైవేద్యం సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం అధ్యక్షులు సోప్పరి మల్లేష్, ప్రధాన కార్యదర్శి దేప శ్యాంసుందర్, ఉపాధ్యక్షులు గుండ్ల అనిల్, డైరెక్టర్లు పెరుమాండ్ల మహేష్, బండారు లింగస్వామి, దేప రాజీవ్, చంద్రశేఖర్, మహేష్, బండారు మల్లేష్, రఘుపతి, నరసింహ, మహేష్, నరసింహ, జంగయ్య, పొన్నయ్యఅశోక్, మల్లేష్, సురేష్, గుండ్ల లింగస్వామి, సొప్పరి గణేష్, మల్లేష్, శివ, మహేష్, రాజు, భాను, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.




# తల్లిపాలే అమృతం.. శిశువుకు తొలి రక్షణ

## ప్రపంచ తల్లిపాల వారోత్సవాల సందర్భంగా తమ్మడపల్లి అంగన్వాడిలో అవగాహన కార్యక్రమం

**మర్రిగూడ, ఆగస్టు1(జనంసాక్షి )**
మర్రిగూడ మండలం తమ్మడపల్లి గ్రామ అంగన్వాడి కేంద్రంలో శనివారం ప్రపంచ తల్లిపాల వారోత్సవాల (ఆగస్టు 1 నుంచి 7 వరకు) సందర్భంగా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. "అమ్మ పాలు... అమృతం" అనే సందేశంతో తల్లిపాల ప్రాముఖ్యతపై బాలింతలకు, గర్భిణులకు విస్తృతంగా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, శిశువు పుట్టిన గంటలోపు ముర్రు పాలు (కొలస్ట్రం) ఇవ్వడం వల్ల రోగనిరోధక శక్తి పెరుగుతుందని, పుట్టినప్పటి నుంచి ఆరు నెలల వరకు ఎలాంటి ఆహారం లేదా నీరు ఇవ్వకుండా కేవలం తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని సూచించారు. తల్లిపాలు శిశువుకు సంపూర్ణ పోషకాహారం అందించడంతో పాటు ఆరోగ్యవంతమైన ఎదుగుదలకు దోహదపడతాయని వివరించారు.
అనంతరం గ్రామంలోని బాలింతల ఇళ్లను సందర్శించి తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ యశోద, ఏఎన్ఎం ఛాయాలక్ష్మి, ఫైమిన్, అంగన్వాడి టీచర్ సాలమ్మ, ఆశ కార్యకర్త కళమ్మ, ఆయా యాదమ్మతో పాటు గ్రామంలోని తల్లులు పాల్గొన్నారు.



# దళిత క్రైస్తవులకు రిజర్వేషన్లు కల్పించాలి

**సూర్యాపేట(జనంసాక్షి):**
తెలంగాణ క్రిస్టియన్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి బిషప్ దుర్గం ప్రభాకర్ ఆధ్వర్యంలో శనివారం జిల్లా కేంద్రంలో జరిగిన సమావేశంలో సంఘ సూర్యాపేట జిల్లా గౌరవ అధ్యక్షులు బిషప్ సిహెచ్.సాల్మాన్ రాజు, సూర్యాపేట జిల్లా పాస్టర్స్ చైర్మన్ రెవ.డా.శాంసన్ మామిడి, రెవ.బి.జోవహర్ పాల్, బ్రదర్ మీసాల ప్రభుదాసు పాల్గొని మాట్లాడారు. దళిత క్రైస్తవులు ఆగస్టు 10వ తేదీని బ్లాక్ డే గా పాటించాలని, ఆ రోజున కలెక్టరేట్ వద్ద నిర్వహించే కార్యక్రమంలో క్రైస్తవులు, పాస్టర్స్ అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం బిషప్ దుర్గం ప్రభాకర్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలో ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. 1950 ఆగస్టు10న రాష్ట్రపతి ఉత్తర్వుల ప్రకారం మొదట్లో హిందూ మతాన్ని ఆచరించే వ్యక్తులను మాత్రమే షెడ్యూల్డ్ కుల సభ్యులుగా గుర్తించవచ్చని పేర్కొనబడిందని, ఆ తర్వాత సవరణలలో సిక్కులను, బౌద్ధులను చేర్చినప్పటికీ, క్రైస్తవ, ఇస్లాం మతాలలోకి మారిన వారికి షెడ్యూల్డ్ కుల హోదా నుండి మినహాయించడం కొనసాగిందన్నారు. దీనివల్ల దళిత క్రైస్తవులకు విద్య,ఉద్యోగాలలో చట్టబద్ధమైన కోటాలు అందకుండా పోయాయని అన్నారు. దళిత క్రైస్తవులకు రిజర్వేషన్లు కల్పించాలని కోరారు. ఆగస్టు 10న రాష్ట్ర వ్యాప్తంగా క్రైస్తవులు నల్ల బ్యాడ్జీలు ధరించి, అధికారులకు శాంతియుతంగా వినతిపత్రాలు సమర్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట నియోజకవర్గ అధ్యక్షులు రెవ.డా.జలగం జేమ్స్, సీనియర్ పాస్టర్ రెవ.గుంటూరు బాబురావు, రెవ. ఏర్పుల క్రిస్టోఫర్, పాస్టర్ గండమళ్ళ ప్రేమ్ కుమార్, పాస్టర్ పెరుమాళ్ళ ప్రసన్న కుమార్, రెవ.తడంకి కిరణ్ బాబు, రెవ.పుల్లూరు బోయాజ్ తదితరులు పాల్గొన్నారు.

# పుట్టిన బిడ్డకు వెంటనే ముర్రిపాలు ఇవ్వాలి సూపర్వైజర్ రమాదేవి




**హాలియా జనంసాక్షి**
ఆగస్టు ఒకటి  పుట్టిన బిడ్డకు వెంటనే మురిపాలు ఇవ్వాలని అంగన్వాడి సూపర్వైజర్ రమాదేవి అన్నారు శనివారం అనుమల మండల పరిధిలోని ఇబ్రహీంపేటలో , తల్లిపాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ముర్రుపాలు పట్టించాలని, మొట్టమొదటి పాలు పట్టించడం వలన పిల్లలకు వ్యాధి నిరోధక శక్తి ఎక్కువగా ఉంటుంది, కేవలం ఆరు నెలల వరకు తల్లిపాలు మాత్రమే ఇవ్వాలి తల్లిపాలలో తగినంత నీరు పోషకాలు పిల్లలకు అందుతాయి ఆరు నెలలు నిండిన పిల్లలకు పెరుగుదల ఎక్కువ ఉంటుంది అందువలన తల్లిపాలతో పాటు అనుబంధ ఆహారము కూడా ఇవ్వాలి, అంగన్వాడి కేంద్రం ద్వారా అందించే బాలామృతం, ఇంట్లో తయారుచేసి అనుబంధ ఆహారం తల్లిపాలతో పాటు ఇలా పిల్లలకు రెండు సంవత్సరాలు వచ్చే వరకు తల్లిపాలు తప్పనిసరిగా ఇవ్వాలి ప్రతి నెల పిల్లలని బరువు పొడవు తీయించి వాళ్ళ వయసుకు తగిన విధంగా ఉన్నారా లేదా అనేది కూడా తెలుసుకోవాలి, తదుపరి ర్యాలీ నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్ బాజీదాబేగం, గౌస్ యా బేగం, ఆశ వర్కర్, మదర్స్ పిల్లలు పాల్గొనడం జరిగింది.

# ఘనంగా తల్లిపాల వారోత్సవాలు

**తుర్కపల్లి, ఆగస్టు 1 (జనం సాక్షి)**
తుర్కపల్లి మండల కేంద్రంలోని ఒకటి, రెండు అంగన్వాడీ కేంద్రాల్లో శనివారం తల్లిపాల వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తల్లిపాల ప్రాముఖ్యతపై తల్లులకు అవగాహన కల్పించారు. బిడ్డ జన్మించిన వెంటనే ముర్రుపాలు (కొలస్ట్రం) తప్పనిసరిగా తాగించాలని, వాటిలో అధిక పోషక విలువలతో పాటు వ్యాధి నిరోధక శక్తిని పెంచే గుణాలు ఉంటాయని వైద్యులు వివరించారు. తొలి ఆరు నెలల పాటు శిశువుకు తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సోమల వెంకటేశం, సీడీపీఓ స్వరాజ్యం, సూపర్వైజర్ జ్యోతి, డాక్టర్ సూర్యప్రకాష్, పంచాయతీ కార్యదర్శి శైలజ, ఆర్‌బీఎస్‌కే వైద్యుడు డాక్టర్ ప్రశాంత్, అంగన్వాడీ టీచర్లు పుట్ట సునీత, తోట భాగ్యలక్ష్మి, ఆశా వర్కర్ వరలక్ష్మి, చిన్నారుల తల్లులు పాల్గొన్నారు.

# లెంకలపల్లి చోరీ కేసులో విలువ తగ్గించి కేసు నమోదు చేశారా?

- 6 తులాల బంగారం చోరీ జరిగిందని బాధితుల వాదన..
- ఎఫ్ఐఆర్‌లో మాత్రం బంగారం పరిమాణం గల్లంతు!
- ఆస్తి విలువ కేవలం రూ.95 వేలా?... కేసు నమోదు తీరుపై బాధితుల ప్రశ్నలు

**మర్రిగూడ, ఆగస్టు 1 (జనంసాక్షి)**
నల్లగొండ జిల్లా మర్రిగూడ మండలంలోని లెంకలపల్లి గ్రామంలో జరిగిన చోరీ కేసు నమోదు తీరుపై తీవ్ర అభ్యంతరాలు వ్యక్తం అవుతున్నాయి. పోలీసులు క్రైమ్ నెం.118/2026, సెక్షన్లు 331(3), 305 బీఎన్ఎస్ కింద కేసు నమోదు చేసినప్పటికీ, ఫిర్యాదులో పేర్కొన్న కీలక వివరాలు నమోదు కాలేదని ప్రజలు ఆరోపిస్తున్నారు.
కథనం ప్రకారం, తమ ఇంటి నుంచి 6 తులాల బంగారం, 60 తులాల వెండి చోరీకి గురైనట్లు పోలీసులకు స్పష్టంగా తెలియజేశారు. అయితే పోలీసులు సిద్ధం చేసిన పిటిషన్‌లోనూ, అనంతరం నమోదు చేసిన ఎఫ్ఐఆర్‌లోనూ బంగారం పరిమాణాన్ని నమోదు చేయలేదని చెబుతున్నారు. ఫిర్యాదు పత్రాన్ని పోలీసులు తయారు చేసి, కేవలం సంతకం మాత్రమే చేయించుకున్నారని కూడా ఆరోపణలు వస్తున్నాయి. అదేవిధంగా, చోరీకి గురైన ఆస్తి విలువను కేవలం రూ.95,000గా నమోదు చేయడంపై కూడా సందేహాలు వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం మార్కెట్ ధరల ప్రకారం 6 తులాల బంగారం విలువ అంతకంటే ఎక్కువగా ఉంటుందని, అయినప్పటికీ కేసు విలువను తక్కువగా నమోదు చేయడం వెనుక కారణం ఏమిటని ప్రశ్నిస్తున్నారు. బాధితుల అభిప్రాయం ప్రకారం, ఆస్తుల పూర్తి వివరాలు, వాస్తవ విలువ నమోదు చేసి ఉంటే కేసు దర్యాప్తు విధానం, దర్యాప్తు స్థాయి తదితర అంశాలపై ప్రభావం ఉండేదని పేర్కొంటున్నారు.




### మర్రిగూడలో గుడుంబా దందాపై

# పోలీసుల కొరడా!

**విక్రయిస్తున్న ఇద్దరు పట్టివేత..**

**నాలుగు లీటర్ల నిషేధిత గుడుంబా, మోటార్ సైకిల్ స్వాధీనం**

**మర్రిగూడ, ఆగస్టు1 (జనంసాక్షి)**

రంగారెడ్డి జిల్లా మంచాల మండలం లోయపల్లి గ్రామం నుంచి నిషేధిత గుడుంబాను మర్రిగూడకు తీసుకొచ్చి విక్రయిస్తున్న ఇద్దరిని పోలీసులు శనివారం పట్టుకున్నారు. లోయపల్లి గ్రామానికి చెందిన మాధగోని రాజు (35) తన మోటార్ సైకిల్‌పై గుడుంబాను తీసుకురాగా, మర్రిగూడకు చెందిన రాములమ్మ అనే మహిళ ద్వారా గ్రామంలో విక్రయిస్తుండగా పోలీసులు దాడి నిర్వహించి వారిద్దరినీ అదుపులోకి తీసుకున్నారు.

వారి వద్ద ఉన్న నాలుగు లీటర్ల నిషేధిత గుడుంబాతో పాటు మోటార్ సైకిల్‌ను స్వాధీనం (సీజ్) చేసుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

# కేరళలో దొరికిన భరత్



**○ రూ.52 కోట్ల పెట్టుబడి మోసం బట్టబయలు..**

**○ ప్రధాన నిందితుడి అరెస్టు.. 35 వాహనాలు, ఆస్తులు స్వాధీనం..**

**భద్రాచలం ఆగస్టు 01 (జనంసాక్షి):**

భద్రాచలంలో పెట్టుబడుల పేరుతో కోట్ల రూపాయలు వసూలు చేసి పరారైన ప్రధాన నిందితుడు బేతంపూడి భరత్‌కుమార్‌ను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోలీసులు కేరళ రాష్ట్రంలో అరెస్టు చేశారు. ఈ కేసులో నేరార్జిత ఆస్తులుగా గుర్తించిన 35 వాహనాలతో పాటు పలు స్థిరాస్తులను స్వాధీనం చేసుకున్నట్లు కొత్తగూడెం డీఎస్పీ ఆదినారాయణ వెల్లడించారు. పోలీసుల వివరాల ప్రకారం.. భరత్‌కుమార్ తాను భద్రాచలం ఐటీసీ పేపర్‌బోర్డ్స్‌లో లేబర్ కాంట్రాక్టర్‌గా పనిచేస్తున్నానని చెప్పి, తనతో భాగస్వామిగా ఉంటే కాంట్రాక్ట్ పనులు ఇప్పించి అధిక లాభాలు అందిస్తానంటూ పలువురిని నమ్మించాడు. ఈ క్రమంలో నకిలీ భాగస్వామ్య ఒప్పందాలు, తప్పుడు పత్రాలు రూపొందించి, లాభాల్లో నాలుగు శాతం వాటా ఇస్తానని హామీ ఇస్తూ సుమారు రూ.52 కోట్ల మేర పెట్టుబడులు సేకరించినట్లు దర్యాప్తులో తేలింది.

బీకే నాయుడు అండ్ కో., రాజేశ్వరి ట్రావెల్స్ పేర్లతో సంస్థలు నిర్వహిస్తూ ఈ మోసపూరిత కార్యకలాపాలు సాగించినట్లు పోలీసులు గుర్తించారు.

ఫిర్యాదు అందిన వెంటనే కేసు నమోదు చేసి సాంకేతిక ఆధారాలు, ఆర్థిక లావాదేవీల విశ్లేషణ ఆధారంగా కేరళ రాష్ట్రంలోని పాలా ప్రాంతంలో నిందితుడిని అరెస్టు చేసి ట్రాన్సిట్ వారెంట్‌పై జిల్లాకు తరలించారు.

పోలీసు కస్టడీలో విచారణ సందర్భంగా నేరార్జిత ఆస్తులుగా భావిస్తున్న 6 బస్సులు, ఒక వాటర్ ట్యాంకర్ లారీ, 3 ట్రాక్టర్లు, 2 వ్యవసాయ పరికరాలు, 7 కార్లు, 14 ద్విచక్ర వాహనాలు, 2 ట్రైలర్లు కలిపి మొత్తం 35 వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. అలాగే భద్రాచలం రాజీవ్‌నగర్ కాలనీలో మూడు అంతస్తుల భవనం, ఒక ప్లాట్‌ను కూడా మోసపూరితంగా సంపాదించిన డబ్బుతో కొనుగోలు చేసినట్లు గుర్తించారు. ఈ కేసులో బ్యాంకు లావాదేవీలు, మనీ ట్రైల్, ఇతర నేరార్జిత ఆస్తులపై దర్యాప్తు కొనసాగుతోందని పోలీసులు తెలిపారు. మరిన్ని బాధితులను గుర్తించి, ఆస్తులను స్వాధీనం చేసుకునే చర్యలు కొనసాగుతున్నాయని వెల్లడించారు.

ఈ సందర్భంగా ప్రజలను అప్రమత్తం చేసిన పోలీసులు.. తక్కువ సమయంలో అధిక లాభాలు వస్తాయంటూ పెట్టుబడులు కోరే వ్యక్తులు లేదా సంస్థలను గుడ్డిగా నమ్మవద్దని సూచించారు. అనుమానాస్పద పెట్టుబడి పథకాలపై సమాచారం తెలిసినా, మోసానికి గురైనా వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని కోరారు. ఈ భారీ పెట్టుబడి మోసం కేసును ఛేదించడంలో కృషి చేసిన లక్ష్మీదేవిపల్లి పోలీసు సిబ్బంది, జిల్లా టాస్క్‌ఫోర్స్ బృందాన్ని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు అభినందించారు.

# నాగార్జునలో ముందస్తు స్నేహితుల దినోత్సవం..



**నూతనకల్, ఆగస్టు 01 (జనంసాక్షి)**

మండల కేంద్రంలోని నాగార్జున ఐఐటి ఒలంపియాడ్ పాఠశాలలో విద్యార్థులు శనివారం ముందస్తు స్నేహితుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులు ఒకరికి ఒకరు ఫ్రెండ్షిప్ బ్యాండ్ లను కట్టుకొని శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం పాఠశాల కరస్పాండెంట్ మారగాని వెంకట్ గౌడ్ మాట్లాడుతూ విద్యార్థులు ఎల్లప్పుడూ స్నేహంగా ఒకరినొకరు కలిసిమెలిసి ఉండాలని సూచించారు. విద్యార్థులకు స్నేహ భావాన్ని పెంపొందించే దిశగా ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు మారగాని విజయ లక్ష్మి, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు గుర్రం యాదగిరి గౌడ్,మొగుళ్ల వెంకటనారాయణ,బిక్కీ రామన్న, మహమ్మద్ మతీన్, నల్లగొండ వెంకట్, మొగుళ్ళ మధుసూదన్, సౌమ్య, ప్రియాంక,రాజేశ్వరి,సునీత, ప్రియాంక, హేమలత, పావని, స్వప్న, శ్రీలత, సంధ్య, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## వేపలమాధారం గ్రామంలో నకిలీ డిఏపి విక్రయం - ఒకరి అరెస్టు

**మేళ్లచెరువు జనంసాక్షి**

ఇటీవల కాలంలో వేపలమాధారం గ్రామంలో నకిలీ డిఏపి ఎరువులను అక్రమంగా తీసుకుని వచ్చి రైతులకు విక్రయించిన కేసులో ఒకరిని అరెస్టు చేశారు. మండల వ్యవసాయ అధికారి ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా నమోదైన కేసులో వేపలమాధారం గ్రామానికి చెందిన బద్రి శెట్టి శ్రీనును అరెస్టు చేసి ఈరోజు గౌరవ న్యాయస్థానంలో ప్రవేశ పెట్టారు. ఈ కేసులో రఘునాథపాలెం గ్రామానికి చెందిన కొండేటి పిచ్చిరెడ్డి, వికారాబాద్ జిల్లా పెద్దేముల మండలానికి చెందిన పోలా వెంకటేశం, కర్నూల్ పట్టణానికి చెందిన పింజారి మౌలాలి, వికారాబాద్ జిల్లా బషీరాబాద్ మండలానికి చెందిన షేక్ అబ్దుల్ రహీం, జక్కప్ప అలియాస్ జగదీష్, ఆనందరావు మరియు కర్ణాటక రాష్ట్రానికి చెందిన ఈర్లకొండ సతీష్ ల పాత్ర ఉన్నట్లు గుర్తించడం జరిగింది. వారందరిపై మరింత లోతుగా విచారించి చట్టపరమైన చర్యలు తీసుకుంటారు.



## పాత ఇనుము వ్యాపారస్తులకు సూచనలు

**హుజూర్ నగర్ సిఐ : జి. చరమందరాజు**

**హుజూర్‌నగర్ ఆగస్టు1 (జనంసాక్షి):**

హుజూర్‌నగర్ పట్టణ సర్కిల్ పరిధిలో శనివారం పాత ఇనుము కొనుగోలు చేసే వ్యాపారస్తులందరిని సమావేశపరిచి ఎవరైనా వ్యవసాయ సంబంధించిన వస్తువులు, ఎలక్ట్రికల్ మోటార్లకు సంబంధించిన వస్తువులు, కేబుల్ వైర్లను మీ షాపు దగ్గరకు అమ్మడానికి వచ్చినట్లయితే కొనకుండా వారి ఆచూకీ కాని, అనుమానిత వ్యక్తులు మీ షాపు పరిసరాలలో సంచరించిన పోలీసులకు తెలియజేయాలని వ్యాపారస్తులకు సూచించడం జరిగిందని సీఐ చరమంద రాజు తెలిపారు.

## విక్రమ్-1 రాకెట్ ప్రాజెక్టులో గిరిజన యువకుడి కీలకపాత్ర

**అభినందించిన తండావాసులు**

**ప్రతిభను గుర్తించి చిరు సన్మానం చేసిన హుజూర్‌నగర్ సీఐ : జి.చరమందరాజు**

**హుజూర్ నగర్ ఆగస్టు 1 (జనంసాక్షి):**



సూర్యాపేట జిల్లా పాలకీడు మండల పరిధిలోని దేవ్లాతండాకు చెందిన బానోతు సేవ బుజ్జి దంపతులకు జన్మించిన బానోతు బాలాజీ హుజూర్ నగర్ కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో పదవ తరగతి వరకు చదువుకొని, ఆ తర్వాత ఇంటర్మీడియట్, డిగ్రీ నాగార్జునసాగర్ లోని గురుకుల వెల్ఫేర్ కాలేజీ లలో విద్యనభ్యసించి, ఎంబీఏ ఉస్మానియా యూనివర్సిటీలో పూర్తిచేసుకొని, అంతరిక్ష రంగంలో తన ప్రతిభను చాటుతూ హుజూర్‌నగర్ నియోజకవర్గానికి గర్వకారణంగా నిలిచారు. రైతు కుటుంబానికి చెందిన బాలాజీ ఉన్నత విద్యను అభ్యసించి ప్రస్తుతం ప్రైవేటు అంతరిక్ష సంస్థ స్కైరూట్ ఏరోస్పేస్లో పనిచేస్తున్నారు. విక్రమ్?1 రాకెట్ ప్రాజెక్టులో 15 మంది సభ్యుల బృందంలో ఒకరిగా కీలక బాధ్యతలు నిర్వర్తించారు. మారుమూల తండా నుంచి ఎదిగి అంతరిక్ష రంగంలో గుర్తింపు పొందిన బాలాజీని హుజూర్‌నగర్ సీఐ జి. చరమందరాజు చిరు సన్మానంతో అభినందించారు. బాలాజీ విజయం గిరిజన యువతకు, విద్యార్థులకు స్ఫూర్తిదాయకమని సీఐ చరమందరాజు, పోలీస్ సిబ్బంది కొనియాడారు.



## కృష్ణమూర్తి స్ఫూర్తితో పోరాటాలను కొనసాగించాలి

**సూర్యాపేట(జనంసాక్షి):**

భూమి కోసం, భుక్తి కోసం,వెట్టి చాకిరి విముక్తి కోసం, ఎర్రజెండా రాజ్యం కోసం జీవితాంతం పోరాడిన సాయుధ రైతాంగ పోరాట యోధులు కాచం కృష్ణమూర్తి ఆశయ సాధన కోసం భూమి, కూలి పోరాటాలకు ప్రజలు సిద్ధం కావాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మల్లు నాగార్జున రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం జిల్లా కేంద్రంలోని ఎంవిఎన్ భవన్ లో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కాచం కృష్ణమూర్తి 20వ వర్ధంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం మల్లు నాగార్జున రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటంలో పాల్గొని దొరలు, భూస్వాములకు వ్యతిరేకంగా పోరాడిన గొప్ప నాయకుడు కాచం కృష్ణమూర్తి అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ములకలపల్లి రాములు,మట్టిపల్లి సైదులు, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కొలిశెట్టి యాదగిరిరావు, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి కోట గోపి, ప్రజా సంఘాల జిల్లా నాయకులు జె.నరసింహారావు, వేల్పుల వెంకన్న, పట్టపు సైదులు, వల్లపుదాసు సాయికుమార్, రామ్మూర్తి, కోడి ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## సర్ ప్రక్రియను విజయవంతం చేయాలి

**సూర్యాపేట(జనంసాక్షి):**



జిల్లా కేంద్రంలోని 30వ వార్డులో ఆ వార్డు కౌన్సిలర్ నామ అరుణ ప్రవీణ్ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన సర్ కార్యక్రమంలో రాష్ట్ర టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. సర్ ప్రక్రియను విజయవంతం చేయాలని, అర్హులైన ప్రతి ఓటరు తమ వివరాలను సక్రమంగా నమోదు చేసుకుని నిర్ణీత గడువులోగా ప్రక్రియను పూర్తి చేసుకోవాలని సూచించారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని 100శాతం నమోదు పూర్తి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గట్టు శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు వెలుగు వెంకన్న, పిల్లల రమేష్ నాయుడు, వల్దాస్ దేవేందర్, తండ శ్రీనివాస్,అరవింద్ రెడ్డి, కర్నాకర్ రెడ్డి, ధర్మ, వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# సదరం-యూడీఐడీ కార్డులు జారీ చేయాలి : కలెక్టర్ దివాకర టీఎస్

**ఖమ్మం కార్పొరేషన్, ఆగస్టు 1 ( జనం సాక్షి )**
అర్హులైన ప్రతి దివ్యాంగుడికి సదరం? యూడీఐడీ కార్డులు సకాలంలో అందేలా ప్రత్యేక కార్యాచరణ చేపట్టి, సర్టిఫికెట్ల జారీ ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం సెర్ప్ సీఈఓ దివ్య సదరం? యూడీఐడీ కార్డుల జారీ పురోగతిపై జిల్లా కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, జిల్లా గ్రామీణాభి వృద్ధి అధికారులు, ముఖ్య వైద్యాధికారులతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఖమ్మం కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజతో కలిసి పాల్గొన్నారు. సదరం?యూడీఐడీ కార్డుల జారీ పురోగతి, జిల్లాల వారీగా నమోదవుతున్న దరఖాస్తులు, పెండింగ్ కేసులు, కేంద్రాల పనితీరు, మౌళిక వసతులపై సెర్ప్ సీఈఓ వీసీ ద్వారా సమీక్ష నిర్వహించి పలు సూచనలు చేశారు. వీసీ అనంతరం సంబంధిత అధికారులతో ×జిల్లాకలెక్టర్ దివాకర్ టీఎస్ మాట్లాడుతూ× ప్రభుత్వం సదరం? యూడీఐడీ కార్యక్రమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. తలసేమియా, సికిల్ సెల్ వ్యాధిగ్రస్తులలో అర్హులైన వారందరికీ సదరం ధృవపత్రాల జారీని వేగవంతం చేయాలని సూచించారు. అర్హులైన ప్రతి దివ్యాంగుడికి సదరం? యూడీఐడీ కార్డులు అందేలా క్షేత్రస్థాయిలో చురుకుగా పని చేయాలని సూచించారు. జిల్లాలో యూడీఐడీ మూల్యాంకన కేంద్రంలో అవసరమైన పరికరాలు, స్పెషలిస్ట్ వైద్యులు, డేటా ఎంట్రీ ఆపరేటర్ల సేవలను పూర్తి స్థాయిలో వినియోగించుకుని దరఖాస్తుల పరిష్కారాన్ని వేగవంతం చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లాలో నూతనంగా ఏర్పాటు చేసిన సదరం కేంద్రం వల్ల ప్రక్రియ మరింత క్రమబద్ధీకరించ బడిందని కలెక్టర్ తెలిపారు. అర్హులైన ప్రతి దివ్యాంగుడికి సకాలంలో సదరం? యూడీఐడీ ధృవ పత్రాలు జారీకి సంబంధిత



శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ట్రైనీ అసిస్టెంట్ కలెక్టర్ పారస్ కుమార్, డిఆర్డిఓ శ్రీరామ్, సిపిఓ శ్రీనివాస్, జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ నరేందర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

### పోలవరం బ్యాక్‌వాటర్ ప్రభావంతో

# భద్రాచలం ప్రాంతానికి ముంపు

## మాజీ మంత్రి పువ్వాడ అజయ్

ప్రాజెక్టు బ్యాక్‌వాటర్ ప్రభావం కూడా ప్రధాన కారణమని ప్రజలు గమనించాలని మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ పేర్కొన్నారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణం కారణంగా భద్రాచలం, దాని పరిసర గ్రామాల్లో ముంపు సమస్య మరింత తీవ్రరూపం దాల్చిందని వరదలు వచ్చిన ప్రతిసారి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నప్పటికీ, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపడంలో పూర్తిగా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని విమర్శించారు. పోలవరం ముంపు సమస్యపై తాను మంత్రిగా బీఆర్ఎస్ పార్టీ తరపున తొలి నుంచి నిరంతరం పోరాటం చేశానని తెలిపారు. గతంలో అనేక వేదికలపై కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చి, తెలంగాణ ప్రజల పక్షాన బలంగా గళం వినిపించానని గుర్తుచేశారు. భద్రాచలం ప్రాంత ప్రజల ప్రయోజనాల పరిరక్షణలో బీఆర్ఎస్ ఎప్పటికీ రాజీపడదని స్పష్టం చేశారు. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పరస్పరం బాధ్యతలు నెట్టేసుకునే ధోరణిని విడనాడి, పోలవరం బ్యాక్‌వాటర్ ప్రభావంపై సమగ్ర అధ్యయనం నిర్వహించి, భద్రాచలం పరిసర ప్రాంతాలకు శాశ్వత ముంపు నివారణ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. వరదల సమయంలో తాత్కాలిక సహాయక చర్యలకే పరిమితం కాకుండా, భవిష్యత్తులో ముంపు సమస్య పునరావృతం కాకుండా శాశ్వత కార్యాచరణ ప్రణాళికను రూపొందించి అమలు చేయాలని కోరారు.

# గోదావరి ఉగ్రరూపం..

- సారపాక-రెడ్డిపాలెం, ఇరవెండి-మొండికుంట రాకపోకలు బంద్
- కొల్లు ప్రాంతంలో వరదలో చిక్కుకున్న లారీ డ్రైవర్లను బోటు సాయంతో రక్షించిన ఉపసర్పంచ్, స్థానికులు..

**బూర్గంపహాడ్ ఆగస్టు 01 (జనంసాక్షి)**
ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాలతో గోదావరి వరద ఉధృతి రోజురోజుకూ పెరుగుతోంది. శనివారం మధ్యాహ్నానికి భద్రాచలం వద్ద గోదావరి నీటిమట్టం 55.90 అడుగులకు చేరడంతో బూర్గంపహాడ్



మండలంలోని పలు లోతట్టు ప్రాంతాలు వరద ముంపులో చిక్కుకున్నాయి. సారపాక-నాగి నేనిప్రోలు రెడ్డిపాలెం, రెడ్డిపాలెం?బూర్గంపహాడ్, ఇరవెండి- మొండికుంట రహదారులపై వరదనీరు ప్రవహించడంతో అధికారులు, ప్రజాప్రతినిధులు ముందస్తు జాగ్రత్తగా వాహనాల రాకపోకలను నిలిపివేశారు. మోతే పట్టీనగర్ సమీపంలోని సమ్మక్క-సారలమ్మ గద్దెలు వరద నీటిలో మునిగిపోయాయి. గోదావరి ఉధృతికి బూర్గంపహాడ్ కొల్లు ప్రాంతంలోని చాకలిబజార్, ఎస్సీ కాలనీ, సారపాకలోని బసప్ప క్యాంప్, భాస్కర్‌నగర్ ఎస్టీ కాలనీ, పాత సారపాక, కండక్టర్స్ కాలనీలను వరదనీరు చుట్టుముట్టింది. మోతే పట్టీనగర్‌లోని లోతట్టు ప్రాంతాల్లో కొన్ని ఇళ్లు నీటమునిగాయి. పరిస్థితిని ముందుగానే అంచనా వేసిన మండల యంత్రాంగం శుక్రవారం రాత్రి నుంచే సహాయక చర్యలు ప్రారంభించింది. బూర్గంపహాడ్ కేజీబీవీ, మార్కెట్ యార్డు రైతువేదిక, సారపాక బీపీఎల్ స్కూల్ కళాభారతి, సెయింట్ థెరిస్సా పాఠశాల, తాళ్లగొమ్మూరు కల్యాణ మండపం, ఇరవెండి యూపీఎస్ పాఠశాల, నాగినేనిప్రోలు రెడ్డిపాలెం ప్రభుత్వ హైస్కూల్‌లో పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేసి బాధితులకు ఆశ్రయం కల్పిస్తున్నారు. తహసీల్దార్ కేఆర్కేవీ ప్రసాద్, ఎంపీడీవో జమలారెడ్డి, ఎస్సై మేడా ప్రసాద్, ఎంపీవో రామకృష్ణ, సర్పంచ్ కిషోర్ నాయక్, ఉపసర్పంచ్ కన్నెదారి రమేష్ తదితర అధికారులు, ప్రజాప్రతినిధులు సహాయక చర్యలను పర్యవేక్షిస్తూ బాధితులకు అవసరమైన సేవలు అందిస్తున్నారు. వరదలో చిక్కుకున్న లారీ డ్రైవర్లకు సురక్షిత రక్షణ గోదావరి వరద ఉధృతి కారణంగా వేలేరు?బూర్గంపహాడ్ మధ్య కొల్లు ప్రాంతంలో మూడు లారీలు వరద నీటిలో చిక్కుకున్నాయి. లారీల్లో ఉన్న డ్రైవర్లు, క్లీనర్లు సహాయం కోసం కేకలు వేయడంతో అక్కడే సహాయక చర్యల్లో పాల్గొంటున్న బూర్గంపహాడ్ ఉపసర్పంచ్ గుండె వెంకన్న, స్థానికుడు బబ్బురాయుడు అధికారుల సహకారంతో బోటును ఏర్పాటు చేసి ఘటనాస్థలికి చేరుకున్నారు. అత్యంత జాగ్రత్తగా డ్రైవర్లు, క్లీనర్లను బోటులో ఎక్కించి సురక్షిత ప్రాంతానికి తరలించారు. ఈ సాహసోపేత రక్షణ చర్యలను అధికారులు, స్థానికులు అభినందించారు.







### శ్రీ చైతన్య పాఠశాలలో ఘనంగా ఆరెంజ్ డే వేడుకలు

### ప్రత్యేక ఆకర్షణలో విద్యార్థిని నక్షత్ర

**కొత్తగూడెం క్రైమ్, ఆగస్టు1 ( జనంసాక్షి):**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచపట్టణంలోని ఒడ్డుగూడెంలోని శ్రీ చైతన్య పాఠశాలలో శనివారం అంగరంగ వైభవంగా ఆరెంజ్ డే వేడుకలు జరిగాయి. చిన్నారులు ఉత్సాహంగా ఆరెంజ్ కలర్ దుస్తులు ధరించి ఆరెంజ్ కలర్ వస్తువులు ఆరంజ్ కలర్ బెలూన్స్ తో అందరినీ ఆకర్షించారు. ప్రత్యేకమైన ఆకర్షణలో ములుగురి నక్షత్ర శ్రీనిణ నిలిచింది. పిల్లలలో చదువుతోపాటు రంగుల్లోని వస్తువులను రంగుల గురించి పిల్లలకు తెలిపేదే ఆరెంజ్ కలర్ డే అని వేడుకలు నిర్వహించామని పిల్లలలో ఉత్సాహాన్ని నింపుతున్నట్లు పాఠశాల ప్రిన్సిపాల్ తెలిపారు.

### ఎదురు ఎదురుగా రెండు ద్విచక్ర వాహనాలు

### డి కొనడంతో యువకుడికి స్వల్ప గాయాలు

**ఆళ్లపల్లి ఆగస్టు1(జనం సాక్షి)**
కోయగూడెం నుండి ద్విచక్ర వాహనంపై ఆళ్ల పెల్లి వస్తున్న కార్తీక్ ను మండల కేంద్రంలోని రాయపాడు వద్ద ఎదురుగా వస్తున్న బైకు పై పరదాలు అమ్ముకునే గుర్తుతెలియని ద్విచక్ర వాహనదారుడు ఢీ కొట్టి వెళ్లిపోయాడు స్థానికులు తెలిపారు బైక్ పై నుంచి కార్తీక్ కిందపడి తీవ్ర గాయాలతో స్పృహ కోల్పోయాడని అక్కడున్న స్థానికులు చూసి వెంటనే 108 కి సమాచారం అంది ఇవ్వడంతో వైద్య సిబ్బంది వెంటనే ఆళ్లపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి ప్రథమ చికిత్స చేసి కొత్తగూడెం ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ కు తరలించామని వైద్య సిబ్బంది తెలిపారు.



# రాళ్లవాగు కల్వర్టు..

# ప్రయాణికులకు ప్రాణసంకటం!

**అన్నపురెడ్డిపల్లి-సత్తుపల్లి ప్రధాన రహదారిపై ప్రమాదకర పరిస్థితి**

**రక్షణ గోడలు లేవు.. హెచ్చరిక బోర్డులు శూన్యం**

**ఉప్పొంగే వరదతో నిలిచిపోతున్న రాకపోకలు..**

**ఉన్నత స్థాయి వంతెన నిర్మించాలని ప్రజల డిమాండ్**



**అన్నపురెడ్డిపల్లి, ఆగస్టు 1 ( జనం సాక్షి )**
అన్నపురెడ్డిపల్లి నుంచి వెంకటాపురం మీదుగా సత్తుపల్లి వెళ్లే ప్రధాన రహదారిపై రాళ్లవాగు వద్ద ఉన్న తక్కువ ఎత్తుగల కల్వర్టు ప్రయాణికులకు ప్రాణసంకటంగా మారింది. ప్రతి వర్షాకాలంలో భారీ వర్షాలు కురిసినప్పుడు వరద నీరు కల్వర్టుపై నుంచి ప్రవహించడంతో రాకపోకలు పూర్తిగా స్తంభించిపోతున్నాయి. దీంతో ప్రజలు, రైతులు, విద్యార్థులు, ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ ప్రధాన రహదారిపై నిత్యం వందలాది వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. అయితే కల్వర్టుకు ఇరువైపులా రక్షణ గోడలు లేకపోవడం, ప్రమాద హెచ్చరిక సూచిక బోర్డులు ఏర్పాటు చేయకపోవడం, రాత్రి వేళల్లో రిప్లెక్టర్లు, రేడియం స్టిక్కరింగ్ సౌకర్యం లేకపోవడంతో ప్రమాదాల ముప్పు మరింత పెరిగింది. వరద సమయంలో నీటి ప్రవాహం ఎక్కువగా ఉండటంతో కల్వర్టు కనిపించని పరిస్థితులు ఏర్పడి వాహనదారులు ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని ప్రయాణించాల్సి వస్తోంది. గతంలో ఈ కల్వర్టు వద్ద ద్విచక్ర వాహనాలు, కార్లు, ఆటోలు ప్రమాదాలకు గురైన ఘటనలు చోటుచేసుకున్నాయి. అయినప్పటికీ సంబంధిత అధికారులు ఇప్పటివరకు శాశ్వత చర్యలు చేపట్టకపోవడంపై ప్రజలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ప్రజల ప్రాణ భద్రతను దృష్టిలో ఉంచుకుని ప్రస్తుతం ఉన్న తక్కువ ఎత్తు కల్వర్టు స్థానంలో ఉన్నత స్థాయి వంతెనను నిర్మించాలని స్థానికులు కోరుతున్నారు. అప్పటి వరకు తాత్కాలిక చర్యగా కల్వర్టుకు ఇరువైపులా బలమైన రక్షణ గోడలు, ప్రమాద హెచ్చరిక బోర్డులు, రిప్లెక్టర్లు, రేడియం స్టిక్కరింగ్ ఏర్పాటుతో పాటు వరద సమయంలో ట్రాఫిక్ నియంత్రణ చర్యలు చేపట్టాలని రోడ్లు?భవనాల శాఖ అధికారులను ప్రజలు కోరుతున్నారు.

# వరద ప్రభావిత ప్రాంతాల్లో ఎమ్మెల్యే పాయం పర్యటన

- సహాయక చర్యలు వేగవంతం చేయాలని అధికారులకు ఆదేశం..
- ప్రతి కుటుంబానికి అండగా ఉంటామని భరోసా..

**బూర్గంపహాడ్ ఆగస్టు 01 (జనంసాక్షి)**

గోదావరి వరదలతో ప్రభావితమైన బూర్గంపహాడ్ మండలంలోని పలు గ్రామాలను పినపాక నియోజకవర్గ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు శనివారం సందర్శించారు. వరద పరిస్థితిని ప్రత్యక్షంగా పరిశీలించిన ఆయన, బాధిత కుటుంబాలతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అధికారులతో సమీక్ష నిర్వహించిన ఎమ్మెల్యే, వరద ప్రభావిత కుటుంబాలను వెంటనే సురక్షిత పునరావాస కేంద్రాలకు తరలించాలని ఆదేశించారు. బాధితులకు భోజనం, తాగునీరు, వైద్య సేవలు, విద్యుత్, పారిశుద్ధ్య సౌకర్యాలు ఎలాంటి అంతరాయం లేకుండా అందేలా చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రభుత్వం తరఫున అందాల్సిన సహాయ సహకారాలు వేగంగా బాధితులకు చేరేలా అవసరమైన ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. వరద పరిస్థితులపై నిరంతరం అప్రమత్తంగా ఉండి, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని సంబంధిత శాఖల అధికారులకు, పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, "వరద బాధిత ప్రతి కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుంది. ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. ప్రజలకు అవసరమైన సహాయాన్ని త్వరితగతిన అందించేందుకు అన్ని చర్యలు చేపడుతున్నాం" అని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట స్థానిక ఎమ్మార్వో కేఆర్ కే వి ప్రసాద్, ఎంపీడీవో జమలారెడ్డి, సారపాక సర్పంచ్ శివరాం కిషోర్ నాయక్, ఉప సర్పంచ్ కన్నదారి రమేష్, బూర్గంపహాడ్ ఉప సర్పంచ్ గుండె వెంకన్న, వార్డు సభ్యులు, బూర్గంపహాడ్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పూలపల్లి సుధాకర్ రెడ్డి, యువజన నాయకులు భజన ప్రసాద్, ఇంగువ రమేష్, వారాల వేణు, ఎడమ కండి సుధాకర్ రెడ్డి, బాలు శ్రీహరి, సంబంధిత అధికారులు తదితరులు ఉన్నారు.



వరదముంపు ప్రాంతాలను సందర్శించిన ఎమ్మెల్యే పాయ






# మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

**మధిర, ఆగస్టు 01 (జనంసాక్షి):**

మహాత్మా గాంధీ శాంతి సేన ఆధ్వర్యంలో శనివారం మధిర జూనియర్ కాలేజీ విద్యార్థులకు యాంటీ డ్రగ్స్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి మధిర టౌన్ ఎస్సై కిషోర్ పాల్గొని మాట్లాడుతూ... యువత దేశానికి భవిష్యత్తని, క్షణిక ఆనందం కోసం మత్తు పదార్థాల బారిన పడకుండా ఉండాలని,ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవాలని సూచించారు. డ్రగ్స్‌కు దూరంగా ఉండి చదువు, క్రీడలు, సేవా కార్యక్రమాలపై దృష్టి సారించాలని విద్యార్థులకు సూచించారు. సీనియర్ నాయకులు ఎస్. నాగేశ్వరరావు మాట్లాడుతూ... యువత చెడు అలవాట్లకు బానిస కాకుండా కుటుంబ విలువలు, సామాజిక బాధ్యతలను గుర్తుంచుకోవాలని అన్నారు. ప్రతి విద్యార్థి తన స్నేహితులను కూడా డ్రగ్స్‌కు దూరంగా ఉంచే బాధ్యత తీసుకోవాలని కోరారు.ప్రముఖ న్యాయవాది సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ మత్తు పదార్థాలకు సంబంధించిన నేరాలపై చట్టాలు కఠినంగా ఉన్నాయని తెలిపారు. ఒక తప్పు నిర్ణయం జీవితాంతం ఇబ్బందులు తెచ్చిపెట్టే అవకాశం ఉందని హెచ్చరించారు. చట్టాలను గౌరవిస్తూ బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదగాలని విద్యార్థులకు సూచించారు. ప్రముఖ డాక్టర్ అనిల్ కుమార్ మాట్లాడుతూ డ్రగ్స్ వల్ల శారీరక, మానసిక ఆరోగ్యం తీవ్రంగా దెబ్బతింటుందని తెలిపారు. మత్తు పదార్థాల వల్ల గుండె, మెదడు, కాలేయం వంటి కీలక అవయవాలు దెబ్బతినే ప్రమాదం ఉందని వివరించారు. ఆరోగ్యవంతమైన జీవితం కోసం వ్యాయామం, మంచి ఆహారం, క్రమశిక్షణ అవసరమని సూచించారు.

జూనియర్ కాలేజీ ఇంచార్జి ప్రిన్సిపల్ లత మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు మంచి నడవడికను అలవర్చుకోవాలని అన్నారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సూచనలను పాటిస్తూ ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలని కోరారు. మత్తు పదార్థాలకు పూర్తిగా దూరంగా ఉండి సమాజానికి ఆదర్శంగా నిలవాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా విద్యార్థులతో "మత్తు పదార్థాలకు దూరంగా ఉంటాం. ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి కృషి చేస్తాం" అనే ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు, మహాత్మా గాంధీ శాంతి సేన సభ్యులు పాల్గొన్నారు.

# ఎస్వీఎం సెంట్రల్ పబ్లిక్ స్కూల్లో స్నేహితుల దినోత్సవ సంబరాలు

**ఖమ్మం, (జనంసాక్షి) :**

నగరంలోని స్థానిక శ్రీనివాసనగర్ లో గల ఎస్వీఎం సెంట్రల్ పబ్లిక్ స్కూల్లో స్నేహితుల దినోత్సవ సంబరాలని కోలాహలంగా విద్యార్థుల ఆనందోత్సాహాల మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన స్కూల్ డైరెక్టర్లు ఉమా మరియు శ్రీధర్ రావులు మాట్లాడుతూ పిల్లలకు స్నేహం యొక్క గొప్పతనాన్ని స్నేహం యొక్క విలువలను తెలియ చెప్పారు. అలాగే ప్రతి ఒక్కరికి జీవితంలో ఒక మంచి ఫ్రెండ్ ఉండాలన్నారు. అలాగే స్నేహితుల యొక్క విలువను, ఏ సంద ర్భంలో స్నేహం అవసరం ఉంటుందో నిజమైన స్నేహితులెవరో తెలియ చెప్పారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఒకరినొకరు ఫ్రెండ్షిప్ బ్యాండ్లతో శుభాకాంక్షలు తెలియ జేసుకున్నారు. కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ పివిఆర్ మురళీమోహన్, ఉపాధ్యాయ మరియు ఉపాధ్యాయేతర సిబ్బంది పాల్గొన్నారు.







# గోదావరి ముంపు ప్రాంతాల్లో అప్రమత్తత చర్యలు

- పునరావాస కేంద్రాలకు ప్రజల తరలింపు
- అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ

**బూర్గంపహాడ్ ఆగస్టు 01 (జనంసాక్షి)**

గోదావరి వరద ఉద్ధృతి నేపథ్యంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపహాడ్ మండలంలోని ముంపు ప్రభావిత ప్రాంతాల ప్రజలను అధికారులు నిరంతరం అప్రమత్తం చేస్తున్నారు. ప్రజల భద్రతే లక్ష్యంగా సహాయక చర్యలను ముమ్మరం చేసి, అవసరమైన వారిని పునరావాస కేంద్రాలకు తరలిస్తున్నారు.

తహసీల్దార్ కేఆర్‌కేవీ ప్రసాద్, ఎంపీడీఓ జమలారెడ్డి, స్థానిక ఎస్ఐ మేడ ప్రసాద్, అదనపు ఎస్ఐ నాగభిక్షం, ఉపసర్పంచ్ గుండె వెంకన్న, వార్డు సభ్యులు తదితరులు క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నారు.

ముంపు ప్రాంతాల్లోని ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు ట్రాక్టర్లు సిద్ధంగా ఉంచామని, మండల వ్యాప్తంగా పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేశామని తహసీల్దార్ కేఆర్‌కేవీ ప్రసాద్ తెలిపారు. ప్రజలు ఎలాంటి ఆందోళన చెందకుండా అధికారుల సూచనలు పాటించాలని, ఏదైనా ఇబ్బంది ఎదురైతే వెంటనే అధికారులకు సమాచారం అందించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. "ముందస్తు అప్రమత్తతే ప్రాణరక్షణకు మార్గం" అనే సందేశంతో అధికారులు గ్రామాల్లో అవగాహన కల్పిస్తూ, వరద పరిస్థితులు పూర్తిగా సాధారణ స్థితికి చేరుకునే వరకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచిస్తున్నారు.

# భద్రాచలం కోర్టు, జైలు, వృద్ధాశ్రమాన్ని సందర్శించిన జిల్లా అండ్ సెషన్స్ జడ్జి ప్రేమలత..

**భద్రాచలం ఆగస్టు 01 (జనంసాక్షి)**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జిల్లా అండ్ సెషన్స్ జడ్జి శ్రీమతి జి. ప్రేమలత శనివారం భద్రాచలంలో అధికారిక పర్యటన నిర్వహించారు. ఈ సందర్భంగా భద్రాచలం జ్యుడీషియల్ కోర్టును సందర్శించి కోర్టు ఆవరణ, న్యాయస్థానాల పనితీరు, మౌలిక సదుపాయాలు, వివిధ విభాగాలను పరిశీలించారు. అనంతరం న్యాయాధికారులు, భద్రాచలం బార్ అసోసియేషన్ సభ్యులతో సమావేశమై కోర్టు నిర్వహణ, అభివృద్ధి అంశాలపై చర్చించారు. సమావేశంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కొడాలి శ్రీనివాసన్, ప్రధాన కార్యదర్శి పూసాల శ్రీనివాసాచారి కోర్టుకు వచ్చే న్యాయవాదులు, కక్షిదారుల సౌకర్యార్థం కోర్టు ఆవరణలో క్యాంటీన్ ఏర్పాటు చేయాలని కోరారు. ప్రస్తుతం అందుబాటులో ఉన్న షెడ్‌ను జిల్లా జడ్జి స్వయంగా పరిశీలించారు. అలాగే కోర్టులో సిబ్బంది సంఖ్యను పెంచడంతో పాటు పెరుగుతున్న కేసుల దృష్ట్యా అదనపు జిల్లా ౘ సెషన్స్ కోర్టును ఏర్పాటు చేయాలని బార్ ప్రతినిధులు విజ్ఞప్తి చేశారు. ఈ అంశాలను గౌరవ హైకోర్టు దృష్టికి తీసుకెళ్లేందుకు చర్యలు తీసుకుంటామని జిల్లా జడ్జి హామీ ఇచ్చారు. అనంతరం జిల్లా జడ్జి భద్రాచలం స్పెషల్ సబ్ జైలును సందర్శించి ఖైదీలకు కల్పిస్తున్న మౌలిక సదుపాయాలు, భోజన వసతులు, ఉచిత న్యాయ సహాయం తదితర అంశాలను పరిశీలించి అధికారులతో మాట్లాడారు. జైలులో ఖైదీలు తయారు చేస్తున్న అగరబత్తి తయారీ విధానాన్ని ఆమె అభినందించారు.తదుపరి మానవసేవ వాలంటరీ ఆర్గనైజేషన్ నిర్వహిస్తున్న వృద్ధాశ్రమాన్ని సందర్శించిన జిల్లా జడ్జి అక్కడి వృద్ధులను పలకరించి పండ్ల రసం పంపిణీ చేశారు. వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకుని, వృద్ధాశ్రమంలో అందిస్తున్న సేవలను పరిశీలించి నిర్వాహకులతో మాట్లాడారు.ఈ కార్యక్రమాల్లో జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ శివనాయక్, అడిషనల్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ దుర్గాభవాని, భద్రాచలం బార్ అసోసియేషన్ ప్రతినిధులు, హైకోర్టు న్యాయవాదులు, సీనియర్ న్యాయవాదులు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

# భద్రాద్రి జిల్లాలో భారీ 44 కోట్లకు పైగా మోసం

- కేరళలో నిందితుడు అరెస్ట్..
- పదుల సంఖ్యలో భారీ వాహనాలు సీజ్..
- ఎస్పై సీఐ సిబ్బందిని అభినందించిన డి. ఎస్. పి ఆదినారాయణ..
- ప్రధాన నిందితుడి అరెస్టు..
- నేరార్జిత ఆస్తులుగా గుర్తించిన 35 వాహనాలు స్వాధీనం..



**భద్రాద్రి కొత్తగూడెం ఆగస్టు1 జనం సాక్షి** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లక్ష్మీదేవిపల్లి పోలీస్ స్టేషన్‌లో నమోదైన క్రైమ్ నెం. 134/2026 కేసులో ప్రధాన నిందితుడు బేతంపూడి భరత్ కుమార్‌ను అరెస్టు చేసి, అతని వద్ద నుంచి నేరార్జిత ఆస్తులుగా భావిస్తున్న 35 వాహనాలు, ఇతర చరాస్తులను స్వాధీనం చేసుకున్నట్లు జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ ఆదేశాల మేరకు కొత్తగూడెం డీఎస్పీ ఆదినారాయణ వివరాలను వెల్లడించడం జరిగింది.

భార్పాటీ శ్రీనివాసరావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టగా, నిందితుడు తాను భద్రాచలం ఐటీసీ పేపర్ బోర్డ్స్‌లో లేబర్ కాంట్రాక్టర్‌గా పనిచేస్తున్నానని, తనతో భాగస్వామిగా ఉంటే కాంట్రాక్ట్ పనులు ఇప్పించి అధిక లాభాలు అందిస్తానని నమ్మబలికి పలువురు బాధితుల నుంచి సుమారు రూ.52 కోట్ల మేర పెట్టుబడుల పేరుతో మోసపూరితంగా డబ్బులు సేకరించినట్లు దర్యాప్తులో వెల్లడైంది. బాధితుల విశ్వాసాన్ని పొందేందుకు నకిలీ భాగస్వామ్య ఒప్పందాలు, తప్పుడు పత్రాలు రూపొందించి, లాభాల్లో 4 శాతం వాటా ఇస్తామని హామీలు ఇచ్చి మోసానికి పాల్పడినట్లు విచారణలో తేలిందని తెలిపారు. అలాగే బీకే నాయుడు అండ్ కో., రాజేశ్వరి ట్రావెల్స్ పేర్లతో సంస్థలను నిర్వహిస్తూ ఈ మోసపూరిత కార్యకలాపాలు సాగించినట్లు గుర్తించినట్లు వెల్లడించారు. సాంకేతిక ఆధారాలు, ఆర్థిక లావాదేవీల విశ్లేషణ ఆధారంగా నిందితుడిని కేరళ రాష్ట్రంలోని పాలా ప్రాంతంలో అరెస్టు చేసి, ట్రాన్సిట్ వారెంట్‌పై జిల్లాకు తీసుకువచ్చి పోలీసు కస్టడీలో విచారించినట్లు తెలిపారు. విచారణలో భాగంగా నేరార్జిత ఆస్తులుగా భావిస్తున్న 6 బస్సులు, ఒక వాటర్ ట్యాంకర్ లారీ, 3 ట్రాక్టర్లు, 2 వ్యవసాయ పరికరాలు, 7 కార్లు, 14 ద్విచక్ర వాహనాలు, 2 ట్రైలర్లు కలిపి మొత్తం 35 వాహనాలను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. అదేవిధంగా బాధితుల నుంచి మోసపూరితంగా సేకరించిన డబ్బుతో భద్రాచలంలోని రాజీవ్‌నగర్ కాలనీలో ఒక మూడు అంతస్తుల భవనం, ఒక ఫ్లాట్ కొనుగోలు చేసినట్లు గుర్తించినట్లు తెలిపారు. ఈ కేసులో ఆర్థిక లావాదేవీలు, బ్యాంకు ఖాతాలు, సంబంధిత పత్రాల పరిశీలన కొనసాగుతోందని తెలిపారు. మరిన్ని బాధితులను గుర్తించడం, నేరార్జిత ఆస్తులను గుర్తించి స్వాధీనం చేసుకోవడం, పూర్తి మనీ ట్రైల్‌ను వెలికితీసే దిశగా దర్యాప్తు కొనసాగుతోందన్నారు. అధిక లాభాలు వస్తాయని, తక్కువ సమయంలో పెట్టుబడికి రెట్టింపు లేదా భారీ రాబడులు వస్తాయని చెప్పే వ్యక్తులు లేదా సంస్థలను గుడ్డిగా నమ్మి డబ్బులు పెట్టవద్దని ప్రజలకు సూచించారు. ఆకర్షణీయమైన హామీలు, నకిలీ పత్రాలు, తప్పుడు ఒప్పందాలతో మోసగాళ్లు ప్రజలను మభ్యపెడుతున్నందున ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని కోరారు. అనుమానాస్పద పెట్టుబడి పథకాలపై సమాచారం తెలిసినా లేదా మోసానికి గురైనా వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని సూచించారు. ప్రజల అప్రమత్తతతోనే ఇటువంటి ఆర్థిక నేరాలను సమర్థవంతంగా అరికట్టవచ్చని తెలిపారు. ఈ కేసును ఛేదించడంలో కృషి చేసిన లక్ష్మీదేవిపల్లి పోలీసు సిబ్బందిని, జిల్లా టాస్క్ ఫోర్స్ పోలీసులను జిల్లా ఎస్పీ రోహిత్ రాజు అభినందించారు .



# మారెళ్లపాడు పంప్ హౌస్ పనుల్లో వేగం పెంచాలి: ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు

- నాణ్యతతో పాటు గడువులోగా పనులు పూర్తి చేయాలని అధికారులకు ఆదేశం
- ప్రాజెక్టు పూర్తితో రైతులకు సాగునీటి ప్రయోజనం



**అశ్వాపురం, ఆగస్టు 1 (జనంసాక్షి):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలంలోని మారెళ్లపాడు పంప్ హౌస్ వద్ద కొనసాగుతున్న నిర్మాణ పనులను పినపాక నియోజకవర్గ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు శనివారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా పంప్ హౌస్‌లో జరుగుతున్న పంపుల ఏర్పాటు పనుల పురోగతిని ఎమ్మెల్యే పరిశీలించి, పనులు నాణ్యతతో పాటు నిర్దేశిత గడువులోగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులు, కాంట్రాక్టర్ ప్రతినిధులను ఆదేశించారు. అనంతరం ప్రధాన పంప్ హౌస్‌లో మోటార్ల కప్లింగ్ పనులను పరిశీలించి, సాంకేతిక ప్రమాణాలను పాటిస్తూ ఎలాంటి లోపాలు లేకుండా పనులు చేపట్టాలని సూచించారు. అలాగే ప్రెషర్ మెయిన్ పైప్‌లైన్ ఏర్పాటు పనుల పురోగతిని సమీక్షించిన ఎమ్మెల్యే, పనులను మరింత వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు. అనంతరం ప్రెషర్ మెయిన్, తుమ్మల చెరువు ఫీడర్ కాలువ కలిసే ప్రాంతంలో జరుగుతున్న పనులను పరిశీలించి, ప్రాజెక్టు పనులు త్వరితగతిన పూర్తయ్యేలా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. ప్రాజెక్టు పూర్తయితే ఆయకట్టు రైతులకు సాగునీటి అందుబాటు మెరుగుపడి వ్యవసాయాభివృద్ధికి ఎంతో దోహదపడుతుందని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖ అధికారులు, ఇంజనీర్లు, కాంట్రాక్టర్ ప్రతినిధులు, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఓరుగంటి రమేష్ బాబు, జిల్లా ముఖ్య నాయకులు, సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి పై ఉక్కు పాదం

## పోలీస్ జాగిలాలతో పట్టణంలో ముమ్మరంగా తనిఖీలు






**కొత్తగూడెం క్రైమ్, ఆగస్టు 1(జనం సాక్షి)** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోలీసు సూపరింటెండెంట్ (ఎస్పీ) ఆదేశాల మేరకు, పాల్వంచ సబ్-డివిజనల్ డీఎస్పీ పర్యవేక్షణలో పాల్వంచ టౌన్ పోలీసులు శనివారం పట్టణ పరిధిలోని గంజా హాట్‌స్పాట్ ప్రాంతాలైన సీతారాంపట్నం, కేఎల్ఆర్ కాలేజ్, అనుబోస్ కాలేజ్, జడ్పీహెచ్ఎస్ హైస్కూల్ సెంటర్ లలో ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. పట్టణంలో గంజా రవాణా, విక్రయాలు వినియోగాన్ని అరికట్టేందుకు ప్రభుత్వం , పోలీసు శాఖ ప్రత్యేక కార్యాచరణలో భాగంగా ఈ తనిఖీలు చేపట్టారు. ఇలాంటి తనిఖీలు అనుమానాస్పద ప్రాంతాలలో నిరంతరం కొనసాగుతాయని ఎస్ఐ నాగరాజు తెలిపారు. ఇటీవల పాల్వంచ పట్టణంలో గంజా వినియోగదారులపై (అనీనిబబీఎవతీబ), గంజా సంబంధిత కేసులు నమోదు కావడంతో, మాదకద్రవ్యాల నిర్మూలనకు పోలీసులు మరింత కట్టుదిట్టమైన చర్యలు చేపడుతున్నారు. ఈ సందర్భంగా పోలీసులు ప్రజలను అప్రమత్తం చేస్తూ, గంజా విక్రయం, రవాణా లేదా వినియోగానికి సంబంధించిన ఎలాంటి సమాచారం తెలిసినా వెంటనే పోలీసులకు సమాచారం తెలియజేయాలని కోరారు. గంజా రవాణాదారులు, విక్రేతలు , వినియోగదారులపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ ప్రత్యేక తనిఖీలలో పాల్వంచ టౌన్ ఎస్ఐ టి. నాగరాజు, ఎస్ఐ విజయ, హరిబాబు, హెడ్ కానిస్టేబుల్ రఘురాం రెడ్డి మరియు ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజలకు ఇబ్బందులు కలగొద్దు..

## అధికారులకు ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఆదేశాలు

**నెల్లిపాక బంజారా, రామచంద్రాపురం గ్రామాల్లో పర్యటన - తాగునీరు, ఆహారం, వైద్య సేవలు అందుబాటులో ఉంచాలని అధికారులకు ఆదేశం ?**

**ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచన**

**అశ్వాపురం, ఆగస్టు 1 (జనంసాక్షి):** గోదావరి వరదల ఉధృతి నేపథ్యంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలంలోని నెల్లిపాక బంజారా, రామచంద్రాపురం గ్రామాల్లో పినపాక నియోజకవర్గ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు శుక్రవారం వరద ప్రభావిత ప్రాంతాలను సందర్శించి పరిస్థితిని ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామాల్లో నెలకొన్న పరిస్థితులపై సంబంధిత అధికారులతో ఎమ్మెల్యే సమీక్ష నిర్వహించారు. వరదల కారణంగా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తక్షణమే సహాయక చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. తాగునీరు, ఆహారం, వైద్య సేవలు, అవసరమైన మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉండేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. వరద ప్రభావిత ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అధికారుల సూచనలను తప్పనిసరిగా పాటించాలని ఎమ్మెల్యే కోరారు. అత్యవసర పరిస్థితులు ఏర్పడితే వెంటనే అధికారులకు సమాచారం అందించాలని సూచించారు. ప్రభుత్వం వరద బాధితులకు అన్ని విధాలుగా అండగా ఉంటుందని, అవసరమైన సహాయాన్ని అందించేందుకు కట్టుబడి ఉందని ఆయన భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు, మహిళా నాయకులు, పార్టీ కార్యకర్తలు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

